# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 15, అక్టోబర్ 2025 | 16 పేజీలు





2లో

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త: బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు.



2వ పేజీలో...

# కిక్కు తగ్గిన.. మధిర మద్యం

- వైన్స్ బెల్ట్ షాపుల్లో మద్యం కల్తీపై అనేక ఆరోపణలు
- బెల్ట్ షాపులకు చేరుతున్న బ్రాండెడ్ మద్యం
- నష్టాల పేరుతో మద్యం విక్రయాలకు రూటు మార్చిన వ్యాపారులు
- సరిహద్దు బెల్ట్ షాపుల్లో నకిలీ మద్యం జాడలు?
- సిండికేట్ తో ఒప్పందాల మేరకు కల్తీ పై దృష్టి సాధించని వైనం
- సిండికేట్ కనుసన్నల్లో అంతా గప్ చుప్...

**మధిర, ప్రభాతవార్త :** లక్షల్లో పెట్టుబడులు పెట్టి మద్యం వ్యాపారం చేస్తున్న వ్యాపార వర్గాలు సిండికేట్‌గా ఏర్పడి నష్టాల పేరుతో బ్రాండెడ్ ను బెల్ట్ షాపులకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తద్వారా మద్యం ప్రియులకు జేబులకు చిల్లులతోపాటు కల్తీ మద్యానికి పరోక్షంగా దోహద పడుతున్నారన్న ఆరోపణలు ఇటీవలీ కొంత కాలంగా సర్కిల్ పరిధిలో బలంగా వినబడుతున్నాయి.





2వ పేజీలో...

# తినేది ప్రభుత్వ సొమ్ము.. పాడేది ప్రయివేట్ పాట

- ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రైవేటుకు కేసులు తరలింపు
- ఔట్సోర్సింగ్ ఉద్యోగుల? ప్రైవేట్ పిఆర్ఓలా ?
- చర్యలు చేపట్టని వైద్య అధికారులు
- పలు వైద్య అధికారుల అండ

ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త) ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం కు ఖర్చులు భరించలేక వైద్యం కోసం పేద మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తుంటే ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది వారి స్వలాభం కోసం రోగులను ప్రైవేట్ హాస్పిటల్ బాట పట్టిస్తున్నారు. ఎదో శాస్త్రం చెప్పినట్టు తినేది మొగుడు సొమ్ము పాడేది ఎవరి పాట అన్నట్లుగా ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తూ ప్రైవేట్

## రైతులను నిండా ముంచిన
# నకిలీ వరి విత్తనం

సత్తుపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త రైతు లేనిదే రాజ్యం లేదు, దేశానికి వెన్నుముక రైతు, అంటూ ఈ నినాదాలు పాలకులు, నాయకులు, వేదికల మీద ఊక దంపుడు ఉపన్యాసాలు చేస్తుంటారే తప్ప క్రియాశీలకంగా రైతులకు జరిగిన అన్యాయానికి ఎవరు



2వ పేజీలో...

- వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోండి
- జరిగిన నష్టాన్ని చెల్లించమని రైతులు వేడుకోలు




12వ పేజీలో...

# దొంగలు దూరిన సంఘం పాపం పండింది

**"పేట సొసైటీ" బండారం బయటపడింది**

- "మానేపల్లి" దోపిడీ లక్షల్లో ఉన్నదంటూ నివేదికలు
- అంతులేని అవినీతి భాగోతం విచారణకు చిక్కింది
- ఇదంతా పాలకమండలి చేతగాని తనమన్న నివేదిక
- ప్రసిడెంట్‌తో సహా పాలకమండలి అంతా బాధ్యత వహించాలి
- ఈమేరకు సమన్లు జారీ
- సహకార సంఘాన్నే రద్దుచేసే స్థాయిలో అక్రమాలు
- రోజుకో వ్యవహారం వెలుగు చూస్తున్నది

**అశ్వారావుపేటప్రభాతవార్త :** అశ్వారావుపేట సహకార సంఘ అవినీతి అక్రమాలపై ఓ విచారణా నివేదిక సిద్ధమైంది. రూ.లక్షలు కాజేశారంటూ అందులో సమగ్ర వివరాలను స్వయానా విచారణాధికారే పొందుపరచడం గమనార్హం. దోపిడీని అడ్డుకోలేని పాలకమండలి చేతగాని తనాన్నీ ఇందులో ప్రత్యేకంగా ఎత్తి చూపుతూ..,తెలంగాణా సహకార చట్టం సెక్షన్ 55 సబ్‌సెక్షన్(2) ద్వారా 10.10.2025 తేదీపై ప్రసిడెంట్‌తో సహా ఇదే పాలకమండలి సభ్యులందరికీ ఆ అధికారి "సమన్" జారీ చేశారు. ఈనెల 18 వ తేదీన విచారణకు హాజరై ఈ కింది అక్రమాలు, అవినీతికి సంబంధించి సంజాయిషీ ఇవ్వాలని అందులో ఆదేశించారు.

# కిక్కు తగ్గిన మధిర మద్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

రాజకీయ వర్గాల భాగస్వామ్యం అండ దండలతోపాటు ఆర్థికంగా సామాజికంగా బలమైన వర్గంగా ఉన్న కొంతమంది వ్యక్తుల చేతిలో కొనసాగుతున్న సిండికేట్ ను నుశాసిస్తున్న వ్యక్తులు ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లో నిబంధనలకు విరుద్ధంగా పరోక్షంగా కొనసాగిస్తున్న మద్యం వ్యాపారం సామాన్య మధ్యతరగతి మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడేలా వ్యవహరిస్తున్న తీరు ఇటీవల విమర్శల పాలవుతూ వస్తుంది. రాష్ట్రంలో ప్రాతినిధ్యం కలిగి అంతరాష్ట్ర సరిహద్దు కలిగిన ఈ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న ఈ వ్యవహారంపై గుట్టు చప్పుడు కాకుండా చూసేందుకు కొంతమంది రాజకీయ నాయకులు కూడా ఈ వ్యవహారానికి అండగా మద్దతుగా నిలవడం తో మద్యం వ్యాపారం పై దృష్టి సారించేందుకు టాస్క్ ఫోర్స్ ఎన్ఫోర్స్ మెంట్ విభాగాలు కూడా వెనకడుగు వేయడం జరుగుతుందనేది సుస్పష్టం.

అధికారికంగా ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాల సంఖ్య పదుల లోపు ఉంటే గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటుతో మధిర పట్టణంలోనే వందకు పైగా బెల్ట్ షాపులు కొనసాగుతూ ఉండడం, ఇదే పరంపరగా గ్రామాలలో గల్లీకో దుకాణం అధికారిక షాపు వలె సిట్టింగ్ లను ఏర్పాటు చేసి బ్రాండెడ్ మద్యాన్ని కల్తీ చేస్తూ అధిక ధరలకు విక్రయాలు చేపడుతూ ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో నష్టం కలిగిస్తున్న పరిస్థితి. ప్రధానంగా పట్టణంలో కొనసాగుతున్న మద్యం దుకాణాల కంటే మరుగున ఏర్పాటుచేసిన బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా బ్రాండెడ్ ను కల్తీ చేస్తూ ఆ మద్యం విక్రయిస్తూ ఒక్కో బెల్ట్ షాపు సగటున రెండు లక్షల పైన అమ్మకాలు చేపడుతున్నదంటే పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవచ్చు. అధికారికంగా ఉన్న దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకు విక్రయించాల్సి న మద్యం బెల్ట్ షాపులకు సరఫరా చేయడం ద్వారా అదనపు లాభాలతో పాటు సేల్స్ పెంచుకోవడం బూచిగా చూపుతూ సిండికేట్ దందా కొనసాగుతుందని తెలుస్తుంది. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుగా కలిగిన మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాల పట్టణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులలో నకిలీ మద్యం తో పాటు జాడలు కూడా ఉన్నాయన్న కోణంలో ఆంధ్ర ప్రాంత ఎక్సైజ్ శాఖ రెండు మూడు రోజులుగా మఫ్టీలో తనిఖీలు నిర్వహించిన పరిస్థితి విశ్వసనీయంగా వెలుగు చూసింది. ఇది బహిరంగ రహస్యమే అయినా బయటికి తెలియకుండా మసిపూసి మారేడు కాయ చేసిన పరిస్థితి. ఇదిలా ఉండగా కేవలం ప్రభ్నుత్వ కు ఆదాయాన్నీ సమకూర్చే శాఖగా గుర్తింపు ఉన్న ఎక్సైజ్ శాఖ టార్గెట్లను పూర్తి చేసుకోవడం మాత్రమే లక్ష్యంగా ఆ శాఖ తన పర్యవేక్షణ తనిఖీల బాధ్యతలను విధులను విస్మరించి వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిచ్చేదిగా మారింది. ప్రభుత్వ నిబంధనల మేరకు బెల్టు షాపుల నిర్వహణ అనేది చట్ట విరుద్ధమైనప్పటికీ, ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూర్చాలంటే బెల్ట్ షాపులు తప్పనిసరి అంటూ అనధికారిక ప్రకటనలతో ఎక్సైజ్ యంత్రాంగమే సిండికేట్ వ్యవహారాలకు మద్దతుగా నిలుస్తోందన్న విమర్శలు ఉన్నాయి. అధికారిక దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలతో విక్రయాలపై తరచుగా పర్యవేక్షణ నిఘా కొనసాగించాల్సి న యంత్రాంగం బాధ్యతలను దగ్గరి ఉండి చేపట్టాల్సి న అధికారి విధులకు దూరంగా తాను పోస్టింగ్ పొందిన ప్రాంతానికి దూరంగా జిల్లా కేంద్రంలో నివాసం ఉంటూ అంతా ఫోన్లోనే మానిటరింగ్ చేస్తూ నెల చివరి రోజుల్లో కొత్త నెల మొదటి రోజుల్లో మెరుపుతీగలా వచ్చి నేనున్నాను అన్న రీతిలో ఉద్యోగం చేస్తుండడం, నగర సర్కిల్లో ఎక్సైజ్ శాఖ పనితీరు రౌతు లేని సవారి చుక్కాని లేని నావలా తయారయిందన్న ఆరోపణలు ఆక్షేపణలు ఉన్నాయి. అంతరాష్ట్ర సరిహద్దుగా ఉన్న మధిర నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న లైసెన్సుడ్ దుకాణాల్లో మద్యం విక్రయ పర్యవేక్షణ బాధ్యతలతో పాటు అనధికారిక మద్యం విక్రయాలపై, డ్రగ్స్ గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణ పై కూడా దృష్టి సారించాల్సి న విధి నిర్వహణ బాధ్యతలను పక్కన పెట్టి కీలక బాధ్యతలలో ఉన్న అధికారులతో పాటు వారి దారుల్లోనే క్షేత్రస్థాయి సిబ్బంది కూడా విధులు నిర్వహిస్తున్న పరిస్థితి ఇక్కడ కొనసాగుతోంది.

**కల్తీ తో పాటు మద్యం ప్రియులకు జేబులకు చిల్లులు**

అధికారిక దుకాణాల్లో దొరకని బ్రాండెడ్ మద్యం విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పెడుతూ చుక్కలు చూపెడుతున్న పరిస్థితి. ఎక్కువగా లూజ్ సేల్ ద్వారా తక్కువ ధర చీఫ్ లిక్కర్ మద్యాన్ని బ్రాండెడ్ మద్యంతో కలిపి మత్తులో ఉన్న మద్యం ప్రియులకు అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న తీరు విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఇటువలి కాలంలో ఓ ఫంక్షన్ కు హాజరైన మధ్యతరగతి ఉన్నత వర్గాల స్నేహితుల సముదాయం బ్రాండెడ్ బాటిల్లను మధిరలోని వైన్ షాపుల్లో కొనుగోలు చేసి విందు చేసుకున్నారు.

అయితే మద్యం మందు ధర ప్రియమైనా చీపులిక్కరు కంటే అధ్వానంగా ఉన్నదంటూ వాపోవడం మధిర మద్యం కిక్కు విలువను చెప్పకనే చెప్పింది. ఇది ఇలా ఉండగా, ఇళ్ల మధ్యలో పాఠశాలలకు దేవాలయాలకు ఫంక్షన్ హాల్ కు ప్రధాన రహదారులపై ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేసి కొనసాగుతున్న బెల్ట్ షాపుల్లో మద్యం సేవించిన తర్వాత జరుగుతున్న ఘర్షణలు అనేక ప్రాంతాల్లో నివాస ప్రాంతాల్లోని మహిళలకు విద్యార్థినిలకు ఇబ్బందులు కలిగించేవిగా ప్రశాంత వాతావరణ పరిస్థితులకు విగాథం కలిగించే విగా మారుతున్నాయన్న ఆరోపణలు ఫిర్యాదులు అనేకం. ఇటువంటి సంఘటనలపై ఎక్సైజ్ అధికారులు పోలీసులు దృష్టికి తీసుకువెళ్లినా వాటిపై స్పందన లేకపోగా, ఫిర్యాదు చేశారన్న కారణంగా బెల్ట్ షాపు నిర్వాహకులు వ్యక్తిగత దాడులకు దూషణలకు దిగుతున్న పరిస్థితులు కోకొల్లలు. మధిర నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న మద్యం విక్రయాలపై అధికారుల పనితీరుపై ఎక్సైజ్ నార్కోటిక్ శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి చర్యలు చేపట్టాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

# తినేది ప్రభుత్వ సొమ్ము పాడేది ప్రైవేటు పాట

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆసుపత్రులకు కేసులను పంపుతూ కమిషన్లకు కక్కుర్తి పడుతూన్నారు. సోమవారం వార్త దినపత్రిక లో ప్రచురితమైన "పు(ల్లయ్య)ల్లి గండు వేషాలు ఏంటి నరేషా" అంటూ వచ్చిన కథనంపై చర్యలు చేపట్టకపోవడంపై పలువురు వైద్య అధికారులకు కూడా సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురు ప్రైవేటు వైద్యాధికారుల గుండెల్లో గుబులు పుట్టినప్పటికీ , కొంతమంది వైద్యులు అసలు విషయం బయటకు ఎలా పొక్కిందంటూ చర్చించుకుంటున్నారు. గత కొంతకాలంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆర్థోపెడిక్, ఐసియు కేసులు ప్రైవేట్ ఆస్ప్రత్రులకు తరలిస్తూ ప్రైవేటు వారి వద్ద నుండి ఒక్కో పేషెంట్ కు ప్రైవేట్ ఆస్ప్రత్రులల్లో వేసిన బిల్లును బట్టి కమిషన్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి.

**ఔట్సోర్సింగ్ ఉద్యోగు? ప్రైవేట్ పిఆర్ఓ లా?.. ..**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం సంపాదించి కాసులకు కక్కుర్తి పడి షిఫ్టుల వారిగా ఉద్యోగం చేస్తూ ఒకపూట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తూ మరొక పూట ప్రైవేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన మేజర్ కేసులు, ఐ సి యూ, ఆరోగ్య శ్రీ కేసులను ప్రైవేట్ ఆస్ప్రతులకు తరలిస్తూ ఆయా ప్రైవేట్ హాస్పటలకు పి ఆర్ ఓ లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెళువెత్తుతున్నాయి. ఇంతకీ వారు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కొన్ని ప్రైవేటు హాస్పిటల్ పిఆర్ఓల అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది.

**చర్యలు చేపట్టని వైద్యాధికారులు....**

ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు బహిరంగ రహస్యంగానే ఆసుపత్రికి వచ్చిన కేసులను ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తున్న వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలువురు ప్రజాసంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారుల దృష్టికి రాలేదంటే శోచనీయం. కొంతమంది వైద్యులకు తెలిసినప్పటికీ ఏమీ తెలియనట్లుగా ఉంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద రోగులను ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యం అందే విధంగా వైద్యాధికారులు కృషి చేయాలని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. జిల్లా జనరల్ ఆస్ప్రత్రిలో జరుగుతున్న తంతుపై కలెక్టర్ ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ చేపట్టి ప్రైవేట్ ఆస్ప్రత్రులకు పంపుతున్న ఇంటి దొంగలపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# రేపు ఉద్యోగ మేళా

## జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 14, ప్రభాతవార్త**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 16న గురువారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటాక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో సేల్స్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 40 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 10 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్య ంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శ్రీలత , జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచిన నకిలీ వరి విత్తనం

**(మొదటి పేజీ తరువాయి..)**

పట్టించుకోరని నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కందుకూరు, భరణి పాడు, మర్లపాడు గ్రామాల రైతాంగం నకిలీ విత్తనాలు బారిన నష్టపోయిన రైతాంగం ఆవేదన. పై గ్రామాలకు చెందిన రైతులు వరుణ్ అగ్రిటెక్ కంపెనీ బిపిటి 27 82 రకం వరి విత్తనాన్ని వ్యాపారస్తుల మాటలు నమ్మి సాగు చేసి 150 రోజులకి దిగుబడి రావాల్సింది కేవలం 80 రోజులకే తీరా అనుకున్న టైం కన్నా తక్కువ సమయంలో 50 శాతం పైగాపొట్ట దశకు వచ్చి మిగతా వరి పొట్ట దశకు రాకుండా ఉండటంతో ఇది నకిలీ విత్తనమని మోసపోయావని రైతులు లబోదిబోమంటూ రోడ్డెక్కి నెలరోజులు దాటింది. ఒక్కో ఎకరానికి 25 నుంచి 30 వేల వరకు ఖర్చుపెట్టి సాగు చేశామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై గ్రామాలకు చెందిన దాదాపు 500 మందికి పైగా 2000 ఎకరాల్లో బిపిటి 27 82 రకం విత్తనాన్నిసాగు చేసి నష్టపోయామని జరిగిన నష్టానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద ల దృష్టి కి తీసుకెళ్లి మొరపెట్టుకున్నామని రైతులు బాధలు విని ఎమ్మెల్యే దంపతులు స్వయంగా వరి పొలాలు పరిశీలించడం కూడా జరిగిందని రైతులు కి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారని రైతులు తెలిపారు. నేటికీ సంబంధిత వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వాళ్లు జరిగిన నష్టాన్ని రైతులకు ఇవ్వడంలో జాప్యంచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

**ఐదు షాపుల నుంచి రైతులకు విత్తనం సరఫరా...**

మండలంలోని కందుకూరు భరణిపాడు మర్లపాడు గ్రామాలకు చెందిన రైతులకు వరుణ్ అగ్రిటెక్ కంపెనీకి చెందిన బిపిటి 27 82 రకం వరు విత్తనాన్ని సత్తుపల్లిలోని పార్థసారథి ట్రేడర్స్, టీఎస్ ఆగ్రోస్ నారాయణపురం, ఏంసూరు మండలం కందుకూరు లోని శ్రీలక్ష్మి ట్రేడర్స్, ధనలక్ష్మి, అన్నపురెడ్డిపల్లిలోని వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ ట్రేడర్స్ షాపుల నుండి రైతులకు ఈ విత్తనాలను సరఫరా చేశారు.

**పై షాపులకు లైసెన్సులు రద్దు చేసాం ఏడిఏ....**

వరుణ్ అగ్రిటెక్ కంపెనీ బిపిటి 27 82 రకం వరి విత్తనాన్ని పై మూడు గ్రామాలకు చెందిన రైతులకు సరఫరా చేయటం వల్ల నకిలీ విత్తనమని భావించి పై ఐదు షాపులకు తాత్కాలికంగా లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని సత్తుపల్లి ఏడీఏ శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రభాత వార్తకు తెలిపారు. ఆ వరి విత్తనం వల్ల రైతులకు జరిగిన నష్టాన్ని చెల్లించేంతవరకు పై షాపులకు లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కంపెనీ వారితో రైతులు చర్చలు జరుపుతున్నట్లు తెలిసిందని ఆయన అన్నారు.

**రైతులకు నష్టాన్ని చెల్లించండి తెలుగు రైతు...**

మండలంలోని కందుకూరు, మర్లపాడు, భరణిపాడు, గ్రామాలకు చెందిన రైతులు నమ్మి సాగుచేసినదాదాపు 500 మంది సుమారు 2000 ఎకరాల్లో వరిసాగు చేసి నష్టపోయారని జరిగిన నష్టాన్ని నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీ రైతులకునష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొంతుభాస్కరరావు డిమాండ్ చేస్తున్నారు.

## 600 క్వింటాల బియ్యం సీజ్...!

*నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*



ఓ రైస్ మిల్లు లో నిల్వ ఉంచిన బియ్యం ను సివిల్ సప్లై అధికారులు సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త కొత్తూరు గ్రామంలోని ఓ రైస్ మిల్లు లో పీడీఎస్ బియ్యం ను ఉంచినట్లు అందిన సమాచారం మేరకు సివిల్ సప్లై, టాస్క్ ఫోర్స్, పోలీసులు సంయుక్త దాడులు చేశారు. ఆకస్మిక దాడిలో దాదాపు 600 క్వింటాల బియ్యం ను పీడీఎస్ గా అనుమానంతో వారు సీజ్ చేశారు. అవి పీడీఎస్ బియ్యం అవునా, కాదా అని నిర్ధారణ కోసం టెక్నికల్ ల్యాబ్ కు పంపించారు. రైస్ మిల్లు ను జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. సీజ్ చేసిన బియ్యం ను పరిశీలించారు. పట్టుబడ్డ బియ్యం ఎక్కడ నుంచి వచ్చాయి, ఎవరు తీసుకొచ్చారు. బియ్యం అక్రమార్కులు ఎవరూ అనే వివిధ కోణాలలో విచారణ చేపట్టారు. సన్న బియ్యం ను కూడ కొనుగోలు చేయటం పట్ల లోతుగా ఆరా తీస్తున్నారు. వ్యాపారుల పై ప్రత్యేక దృష్టి సారించేలా కార్యచరణను రూపొందించాలని యోచిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తం లో బియ్యం దొరకటం సంచలనంగా మారింది. ల్యాబ్ రిపోర్టు మరో రెండు రోజులలో రావచ్చని, నివేదిక అందిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై అధికారులు పేర్కొన్నారు. ఈ దాడులలో సివిల్ సప్లై . డిప్యూటీ తహశీల్దార్ నాగలక్ష్మి ౣ, టాస్క్ పోర్స్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువ లో మృత దేహం లభ్యం

*ఖమ్మం అర్బన్ అక్టోబర్ 14(ప్రభాత వార్త)*



సాగర్ కాలువ లో మృత దేహం లబించింది. గత ఆరు రోజుల క్రితం ఖమ్మం నగరం టేకులపల్లి బ్రిడ్జి సాగర కాలవలో ఖమ్మం నగరానికి చెందిన ఎలగందుల వెంకన్న 60 సంవత్సరాలు సాగర కాలవలో స్నానం చేయుటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందినాడు ఈ రోజున కొనిజర్ల పోలీస్ పరిధిలోని రామ నర్సయ్య నగర్ ప్రాంతంలో సాగర కాలవలో మృతదేహాన్ని కాలువ నుండి బయటకు తీసి మార్చురికి తరలించుట కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఖమ్మం నుండి అన్నం పౌండేషన్ అంబులెన్స్ తో ఘటనా స్థలం వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులు,పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని కాలువ నుండి బయటకు తీసి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించిన అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు,సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



*తల్లాడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరి పంటల రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ప్రతి ఎకరాకు మూడు నుండి నాలుగు క్వింటాలు మాత్రమే పంట చేతికొచ్చిందని, పత్తి ఎకరాకు రూ. 6 వేలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షాల వల్ల పంట పూర్తిగా రాలిపోయిందని, ఎకరాకు 40 నుండి 50 వేలు నష్టం వాటిల్లిందని, వరి పంట చేతికి వచ్చే దశలో వైరస్ వాతావరణ పరిస్థితుల వల్ల పంట మొత్తం ఎరుపు రంగు వచ్చి ఎకరాకు రూ. 30 వేలకు పైగా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, గుంటుపల్లి వెంకటయ్య, అయినాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఫ్రీజర్ బాక్స్ వితరణ



*తల్లాడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన కానిస్టేబుళ్ళు వారి ఆర్థిక సహాయంతో మంగళవారం మల్లవరం గ్రామపంచాయితీకి రూ. 70 వేల విలువైన ఫ్రీజర్ బాక్స్ (శీతల శవ పేటిక)ను పంచాయితీ కార్యదర్శి సిద్దిక్ మియాకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కానిస్టేబుళ్ళు గ్రామానికి చేస్తున్న సేవలకు వారిని అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## పోలీస్ పహారా నడుమ ముగిసిన మణికంఠ అంత్యక్రియలు

*తల్లాడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్సూరు తండాలో ఆత్మహత్యకు పాల్పడ్డ మాళోతు మణికంఠ అంత్యక్రియలు పోలీస్ పహారా నడుమ ముగిసాయి. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ మణికంఠ చికిత్స పొందుతూ మృతిచెందగా గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తల్లాడ, వైరా, కొణిజర్ల పోలీస్‌ల పహరాతో పాటు పెద్ద మనుషుల సమక్షంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్చలు జరిపి అంత్యక్రియలు ముగించారు.

### పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి

*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :*

మద్దులపల్లి గ్రామం లో పంట పొలాలను జిల్లా వ్యవసాయ శా ఖ అధికారి డీ.పుల్లయ్య మంగళవారం పరిశీలించారు. ౖతులకు పలు సూచన లు చేశారు.అనంతరం రైతు లకు పత్తి అమ్మకాల కొరకు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని సంబంధి త మార్కెట్ యార్డ్స్ లేక జిన్నింగ్ మిల్స్ లలో పత్తి పంటను అమ్ముకోవాలని రైతు లకు అవగాహన కల్పించారు.పంటలకు యూరియా ఎరువును దఫా దఫాలు గా వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి,రైతులు గట్టి కొప్పుల నారాయణరెడ్డి, నాగేశ్వరావు,వెన్ను హరికృష్ణ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల ధన లక్ష్మి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్న భోజనం వర్కర్స్ మండల మహాసభ జయమ్మ,సు గుణమ్మ అధ్యక్షతన మంగళవారం జరి గింది.సిఐటియు జిల్లా నాయకులు కె. నరేందర్,బి.శ్రీను మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన కార్మి కులకు ఇబ్బంది కలిగిందని కాంగ్రెస్ ప్ర భుత్వం రాకముందు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన వర్కర్లకు కనీస వేతనం 18000 ఇస్తామని కల్లబొల్లి మాటలు చె ప్పి అధికారంలోకి వచ్చిన ఆరోపించారు. కాంగ్రెస్ కార్మికుల సమస్యలను పట్టించు కోవట్లేదని విమర్శించారు.మధ్యాహ్న భోజ న వర్కర్లకు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, వంట రూమ్ లు సక్రమంగా లేవని వారికి ఇచ్చే వేతనం కూడా వెయ్యి రూపాయలు కూడా ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం బిల్లులు కూడా ఇవ్వట్లేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని మధ్యాహ్నం భోజన వర్కర్ల పెండింగ్ వేతనాలు,బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు.లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం మధ్యాహ్న భోజన వర్కర్ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్ష,కార్యదర్శులుగా జయమ్మ సుగుణమ్మ లతో పాటు 13 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడంజరిగింది.ఈ కార్యక్రమంలో జయమ్మ, సుగుణమ్మ, అరుణ,నాగలక్ష్మి,మంగమ్మ, కోటమ్మ,సుశీల, జయమ్మ,ల క్షి ౣ,రామలక్షి ౣ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

*వైరా అక్టోబర్ 14 (ప్రభాతవార్త)*

2024 25 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు నూతన



సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమి షనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో వైరా ఏసీపీ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వార్తిస్తున్న షేక్ బాబుజానీ కి పోలీస్ సేవ పథకం సాధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా షేక్ బాబుజాని కి పోలీస్ సేవ పథకం అందజేసినారు. ఈ పథకం క్రింద ఇరవై వేల రూపాయలు నగదు, కాంశ్య పథకం అందజేసిన అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగా లని ఆకాంక్షించారు.ఇట్టి పోలీస్ సేవ పథకం లభించి నందుకు శ్రీ ఏ. రఘు, ఏసీపీ కల్లూరు ఇంచార్జ్ వైరా డివిజన్, వైరా డివిజన్ చెప్పు సి ఐ లు ఎస్ ఐ లు, సిబ్బంది మరియు ఏసీపీ వైరా కార్యాలయ సి. సి ఎన్. అప్పారావు, ఏ యస్. ఐ. సి హెచ్. నాగేశ్వర రావు, బి.చిన్న రమేష్ మరియు ఇతర సిబ్బంది అభినందనలు తెలియపరిచినారు.

# ఇబ్బందులు పెడుతున్నారని పోస్ట్ మాస్టర్ ఆత్మహత్యయత్నం..

### మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు..

*ఇల్లందు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఇల్లందులో కలకలం రేపింది. మండలంలోని ముత్తారపూకట్ట గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పని చేస్తున్న మోనిక మంగళవారం ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. అంతకుముందు ఆమె మీడియాతో కొద్దిసేపు మాట్లాడారు. తాను విధుల్లో ఉండగా పోస్టల్ ఇన్స్పెక్టర్ యాకయ్య, ఎంవో అబ్దుల్ తన ఆఫీసుకు వచ్చి ఫోన్ చేశారన్నారు. ఆఫీసుకు వస్తానని చెప్పిన కొద్దిసేపటికి తనకు కడుపులో విపరీతమైన నొప్పి వచ్చిందన్నారు. అనుకోకుండా పీరియడ్స్ వచ్చాయని, తన ఫ్రెండ్ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పానన్నారు. తన అనారోగ్య సమస్యను పట్టించుకోకుండా తప్పకుండా రావాల్సిందేనని ఇబ్బందులకు గురిచేసారని కన్నీటి పర్యంతమవుతూ ఆరోపించింది. అధికారుల ఇబ్బందులను భరించలేక తాను ఆత్మహత్య చేసుకుందామని ఎలుకల మందు తాగినట్లుగా ఆరోపించారు.



తనకు కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, ఆ విషయం వారికి కూడా తెలుసన్నారు. అయినప్పటికీ ఈ విధంగా తనను ఇబ్బందులకు గురి చేయడం బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### చర్యల నుండి తప్పించుకునేందుకే ఆత్మహత్యాయత్నం.

.బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మోనిక విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుం టారనే భయంతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉంటుందని పోస్టల్ ఇన్స్పెక్టర్ యాకయ్య, ఎంఓ అబ్దుల్ అనుమానం వ్యక్తం చేశారు. మోనిక విధుల్లో చేరినప్పటి నుండే సరిగా పనిచేయడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. గ్రామస్తులు నుండి కూడా అనేక ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇన్స్పెక్షన్ జరుగుతుందని, అందులో భాగంగా ఆమె బ్రాంచ్ కి మంగళవారం వెళ్ళామన్నారు. అయితే మోనిక అక్కడ లేకపోవడంతో ఫోన్ చేయగా వస్తానని చెప్పి ఎంతకీ రాలేదని ప్రశ్నించినట్లు తెలిపారు. మరోసారి ఫోన్ చేయగా లిఫ్ట్ చేసిందని, తనకు ఆరోగ్య సమస్య ఉందని తెలిపిందన్నారు. ముందే ఆ విషయం చెప్తే తాము వెళ్లిపోయే వాళ్ళం కదా అని చెప్పామే తప్ప, ఆమెను ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు.

ఆత్మహత్యాయత్నంపై.. పోస్ట్ మాస్టర్ మోనిక చేస్తున్న ఉద్యోగానికి నెలవారి వచ్చే వేతనం సుమారు 20,000 వేల రూపాయలు మాత్రమే. ఒకవేళ విధుల పట్ల నిరక్ష్యంగా వహిస్తే సస్పెండ్ చేస్తారు. లేదంటే విధులు నుండి తొలగిస్తారు. ఆ మాత్రం దానికి ఆమె ప్రాణం తీసుకుంటుందా? అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అధికారుల వేధింపులే కారణమై ఉండొచ్చని మరికొందరు ఆరోపిస్తున్నారు. అయితే అనుమానాలన్నీ నివృత్తి కావాలంటే అధికారుల దర్యాప్తు తప్పనిసరి కానుంది. అప్పుడే అసలు విషయాలు బయటపడే అవకాశం లేకపోలేదు.

# ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్, హాస్టల్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు వెల్లువెత్తిన మద్దతు

**-మద్దతు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ, టీఎస్‌యూటీఎఫ్**



భద్రాచలంటౌన్,ప్రభాతవార్త : గత 33 రోజులుగా గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ మంగళవారం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గం సంతోషంగా లేదని, కార్మికుల వారి న్యాయమైన డిమాండ్ల కోసం గత 33 రోజులకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం కార్మికుల పక్షాన ఈ ప్రభుత్వానికి ఉన్న నైతికత ఏమిటి అనేది అర్థమవుతుందని అన్నారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులు నుండి ఒక ఉద్యోగం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మా పార్టీ ప్రజా ప్రతినిధులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్‌కు తమ సమస్యలపై వివరించి చట్టసభల్లో వారి ద్వారా మీకు మద్దతుగా ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలియజేశారు. మద్దతు ప్రకటించిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, యువజన విభాగం నాయకులు బద్ది బాబి, కొల్లిపాక శివ ఉన్నారు.

**-టీఎస్ యుటిఎఫ్ మద్దతు**

ఐటీడీఏ భద్రాచలం ఎదుట జరిగిన డైలీ వేస్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ 72 గంటల ధర్నా కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన పాల్గొని కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ మాట్లాడుతూ డైలీ వేస్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యొక్క న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, జీవో నెంబర్ 64 మరియు 527 లను రద్దు చేయాలని, న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల కార్యదర్శులు కే. సైదులు, పి.ఎస్.వి.ప్రసాద్ బాబు, కరుణకుమార్ ,భాస్య శ్యాంసుందర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు అనసూయ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల రవాణా ఆపకుంటే పోరాటం ఉధృతం చేస్తాం

**-ఈ నెల 16న అఖిలపక్ష సమావేశం**




దుమ్ముగూడెం,ప్రభాతవార్త : ఇసుక లారీల వల్ల భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు వంద కిలోమీటర్ల ప్రధాన రహదారి ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం సిపిఎం కార్యాలయం (వైయస్ భవన్)లో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇసుక అమ్మకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా, రోడ్ల సమస్య పరిష్కారం చేయడం లేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీలు సమస్య పరిష్కారం కోసం ఏమాత్రం కృషి చేయకపోవడంతో రహదారుల పరిస్థితి ఇంకా దిగజారిందని అన్నారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారం కోసం ఈనెల 16వ తేదీన భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాలతో కలిపి నియోజకవర్గ స్థాయిలో భద్రాచలంలో అఖిలపక్ష పార్టీలు, ఆదివాసీ, దళిత, సామాజిక, ప్రజా సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అఖిలపక్ష సమావేశంలో భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్ల సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం దిగి రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టక పోవడం విచారకరమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, గడ్డం స్వామి, సున్నం గంగ, బండారు శరత్, కొర్సా చిలకమ్మ, మండల పట్టణ కమిటీల కార్యదర్శి వర్గ సభ్యులు డి.లక్ష్మి మ్మ, ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, వాగే ఖాదర్ బాబు, కొమరం చంటి, కారం నరేష్, బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, నవీన్, వైవి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం రాష్ట్ర ఫుట్ బాల్ అండర్ 19మహిళా జట్టులో యువతకి చోటు

**సోషల్ మీడియా వేదికగా అభినందనల వెల్లువ**

**భారత తరఫున ఆడాలని తన ఆశ**



బూర్గంపహాడ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: ఓ సాధారణ వ్యవసాయం కుటుంబంలో పుట్టి స్థానికంగా చదివి, ఐదవ తరగతి నుండి పాల్వంచ మండలంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు చదువును ప్రారంభించి, చిన్నప్పటి నుంచే ఆటలపై మక్కువతో చదువుతో పాటు ఆటల్లో కూడా రాణిస్తూ తన ప్రతిభను చాటేది. తన ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల అనుమతితో ఏడవ తరగతి నుండి మెదక్ జిల్లా స్పోర్ట్స్ అకాడమీలో చేర్పించారు. అక్కడ స్పోర్ట్స్ అకాడమీలో చదువుతో పాటు ఆటలలో మెరుగుగా రాణిస్తూ తన గురువు ప్రకాష్ నేతృత్వంలో పుట్ బాల్ మెలకువలను నేర్చుకుని, ఆల్రౌండర్ ప్రతిభను చాటుతూ వచ్చింది. ఫుట్ బాల్ ఎక్కువగా డిఫెన్స్కి ప్రాధాన్యతనిస్తూ తన జట్టు గెలుపులో కీలక భూమిక పోషిస్తూ వచ్చేది. ఈ క్రమంలోనే రాష్ట్ర స్థాయి అండర్ 19 పుట్ బాల్ మహిళా జట్టులో ఎంపికై బూర్గంపహాడ్ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చింది. రాష్ట్ర స్థాయి జట్టులోఎ ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు మండల ప్రజలు ప్రతి ఒక్కరు సోషల్ మీడియా వేదికకగా అభినందనలు తెలుపుతున్నారు. నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువతిపై ప్రత్యేక కథనం.... బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మేక పూర్ణం కుమార్తై మేక సంజన చిన్నప్పటి నుంచి చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలనే పట్టుదలతో పక్క గ్రామంలోని మోరంపల్లిబంబర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకొని ఐదవ తరగతిలో పాల్వంచలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు రావడంతో అక్కడ తన చదువుని ప్రారంభించింది. అక్కడి గురువుల ప్రోత్సాహంతో చదువుతో పాటు ఆటల్లోనూ మంచి ప్రతిభచాటడంతో ఆమెను స్పోర్ట్స్ పాఠశాల పోటీ పరీక్షకు సెలెక్ట్ చేయడంతో మెదక్ జిల్లా స్పోర్ట్స్ అకాడమీలో ఏడవ తరగతిలో ఆమెకు సీటు రావడంతో అక్కడే తన చదువును కొనసాగిస్తూ స్పోర్ట్స్ లో మరింతగా రాణిస్తూ తెలంగాణ రాష్ట్ర అండర్ 19 మహిళ ఫుట్బాల్ జట్టులో స్థానం సంపాదించుకొని అందరికీ ఆదర్శంగా నిలిచింది. భారత తరఫున ఆడి ప్రతిభ చాటాలి సంజన పుట్ బాల్ క్రీడలో తన గురువు ప్రకాష్ తోడ్పాటును అందించడంతో రాష్ట్ర స్థాయి అండర్ 19 ఫుట్ బాల్ జట్టులో స్థానం సంపాదించగలిగానని క్రీడాకారిణి సంజన ప్రభాతవార్తకు తెలిపారు. తన లక్ష్యం భారతీయ ఫుట్ బాల్ మహిళా జట్టులో చోటు దక్కించుకొని తన ప్రతిభను చాటాలని పేర్కొంటుంది. తన తల్లిదండ్రులు ఇద్దరు వ్యవసాయం చేస్తున్నారని, తనకు ఒక చెల్లి ఉందని ఆమె ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతుందని, తన వంతుగా భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలనే సంకల్పంతో పాటు తల్లిదండ్రులకు ఒక గుర్తింపు తేవాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఆమె నెరవేరాలని రాష్ట్రంతో పాటు దేశానికి పేరు తెచ్చే విధంగా మరింత ఉన్నత స్థానంలో ఎదగాలని ఆశిద్దాం.



# సొంత గూటికి చేరిన కనుకు సాగర్




దుమ్ముగూడెం,ప్రభాతవార్త : గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన కనుకు సాగర్ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానీపాషాలు పార్టీ కండువా పార్టీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల కో.కన్వీనర్ వాగే కృష్ణ, బీసీ సెల్ మండల కన్వీనర్ తంతరపల్లి వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ నాయకులు నూపాసీతయ్య, తదితరులు పాల్గొన్నారు.




# భద్రగిరీషుని చుట్టూ భక్తరామదాసు ట్రస్ట్ భక్తమండలి గిరిప్రదక్షణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : శ్రీసీతారామచంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం భక్తరామదాసు ట్రస్ట్ కొత్తగూడెం భక్త మండలి దేవస్థానం చుట్టూ గిరిప్రదక్షణ గావించారు. భద్రాద్రి దేవస్థానంను నిర్మించిన భక్త రామదాసు (కంచర్ల గోపన్న) 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాగిన ఈ బృహత్కర కార్యానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కాగా వీరికి భద్రాద్రి దేవస్థానం అధికారులు సంపూర్ణ సహకారం అందించారు. గిరిప్రదక్షణ సమయంలో భక్త మండలి చేసిన శ్రీరామ శ్రీరామ అనే నామస్మరణతో భద్రాద్రి పట్టణం మారుమ్రోగింది. అనంతరం దేవస్థానంలోనికి ప్రవేశించగా దేవస్థాన అధికారులు భక్తులందరికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు గావించారు.



# బ్రిలియంట్‌లో డ్రాయింగ్ పోటీలు విజయవంతం

సారపాక,ప్రభాతవార్త :



స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారి ఆధ్వ ర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రతిభాపాఠవాల పోటీలలో భాగంగా (చిత్రలేఖనం) డ్రాయింగ్ పోటీని నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతి గ్రూప్ నుండి 100 పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీలలో పాల్గొని తన క్రియేటివిటీని నిరూపించుకోవాలని, ఇలాంటి పోటీ లు నిర్వహించడం వలన వారి సామర్థ్యలను పెంపొందిచుకోవడానికి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ఇకపై ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తూనే ఉంటామని, కనుక విద్యార్థులకు తమ ప్రతిభను చాటు కొనుటకు మంచి సదవకాశం కనుక ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఎన్.ఉజ్వల్, ద్వితీయ బహుమతి డీ.శశిరేఖ, తృతీయ బహుమతిని ఎస్డీ అబ్దుల్ ఆహిల్ సాధించారు. ఈ బహుమతులను బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్.బి.ఎన్.ఆర్ చేతుల మీదిగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థ హెడ్ మిస్సెస్ బి .స్వర్ణకుమారి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసులకే భద్రాచలం సర్పంచ్ అభ్యర్థిని కేటాయించాలి

**-జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం**

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :



భద్రాచలం ఐ టీడీఏ ఆవరణలో మంగళవారం కొండ్రు సుధారాణి అధ్యక్షతన జరిగిన గోండ్వానా సంక్షేమ పరిషత్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ... భద్రాచలం అంటేనే ఆదివాసుల సమూహం పోరుగడ్డ అని, తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భద్రాచలం సర్పంచ్ స్థానానికి స్థానిక ఆదివాసీలకు 1874 డిస్టిక్ యాక్ట్ ప్రకారంగా ఆదిమ జాతుల అభ్యర్థుల్ని బరిలోకి దింపాలని, అలా కాకుండా వలస వచ్చిన అభ్యర్థులను పోటీలో నిలబెడితే ఆదివాసులందరూ ఐక్యంగా ఉండి ఓటమి రుచి చూపిస్తారని అన్నారు. ఈ సమావేశంలో సున్నం భూలక్ష్మి మ్మ, కారం కృష్ణవేణి, కారం త్రివేణి, రెట్ల లక్ష్మి మ్మ, పాయం కుమారి, ఈసం అన్నపూర్ణ, కిష్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్‌లకు సర్ఫేస్ బదిలీ కౌన్సిలింగ్

**రుద్రంపూర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని అండర్ గ్రౌండ్ నందు పనిచేస్తున్న ఫిట్టర్ మరియు ఎలక్ట్రిషన్ డిసిగ్నేషన్ వారికి సత్తుపల్లిలోని జెవిఆర్ఓసి.II, జెవిఆర్ సిహెచ్ పి, కిష్టారం ఓసిలలో (సర్ఫేస్) ఫిట్టర్ (10) మరియు ఎలక్ట్రిషన్ (16) కోసం అర్హతలను పరిశీలించుట కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్,



కౌన్సిలింగ్ కొరకు వచ్చిన ఫిట్టర్, ఎలక్ట్రిషన్లు, ఇతర సంబంధిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గణేష్ టెంపుల్‌లో హుండీలలోని కానుకల లెక్కింపు

**- రూ.4.69లక్షల ఆదాయం**

**- మీశ్రమ బంగారము 8 గ్రాములు, మీశ్రమ వెండీ 739 గ్రాములు**

**కొత్తగూడెంటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణం ఎంజి రోడ్ లోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానములో భక్తులు వేసిన హుండీలలోని కానుకలను మంగళవారం రోజున ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి.బేల్ సింగ్ ఆధ్వర్యంలో లెక్కింపు చేయుటకు జరిగినది. ఇట్టి



లెక్కింపులో రూ. 4,69,915 వచ్చినవి. మీశ్రమ బంగారము 8 గ్రాములు, మీశ్రమ వెండీ 739 గ్రాములు కూడా ఉందని చెప్పారు. ఇట్టి లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎన్. రజనికుమారి, బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, వివిధ సేవా సంస్థల వారు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ గడ్డ పాములకు అడ్డ

**- నాగు పామును పట్టుకున్న సంతోష్**

**చుంచుపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాల లో మంగళవారం మధ్యాహ్న భోజన సరుకులు నిలువ ఉంచే గదిలో వంట కోసం నిలువ ఉంచిన కర్రల్లో ఐదు అడుగుల నాగుపాము(నాజా నాజా) బుసలు కొడుతూ పైకి లేవడంతో ఒక్కసారిగా భయపడి పోయిన సిబ్బంది ప్రధాన ఉపాధ్యాయులకు విషయం చెప్పగా వారు వెంటనే ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు, మున్సిపల్ కార్పొరేషన్ స్నేక్ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి చేరుకొని వెతికి పట్టుకొని సురక్షి తంగా బంధించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, అనంతరం చుంచుపల్లి పాఠశాల, కళాశాల కు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయుల సందేహాలకు పాముల పై అవగాహన కల్పించారు. మన జిల్లా ఏజెన్సీ గడ్డ పాములకు అడ్డా అని ఏమనపాటుగా ఉండకూడదని అవగాహన, పరిశుభ్రత అవసరమని అన్నారు. ఈ రోజు రామవరం, జిఆర్ బస్తి, సుజాతనగర్, శ్రీనగర్ కాలనీ ల్లో కూడా పట్టిన విషయాన్ని వివరించారు. కళాశాల ఆవరణలో పాముల వల్ల సమస్య తలెత్తిన ప్రతిసారి క్షణాల్లో స్పందించి సమస్య పరిష్కరిస్తున్న సంతోష్, కార్పొరేషన్ కమిషనర్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు.



# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**రుద్రంపూర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

స్థానిక రామవరం లోని స్వర్ణ భారతి హై స్కూల్ విద్యార్థులు 11 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నరసరావుపేట పల్నాడు జిల్లాలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో జూనియర్ కేటగిరిలో తెలంగాణ క్రీడాకారులకు రెండో స్థానం సాధించారు. దేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు ఇండో నేపాల్ టోర్నమెంట్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన స్వర్ణ భారతి హై స్కూల్ విద్యార్థులు ప్రేమ చంద్ , సంకేత్ , నిరంజన్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శైలజ వెల్లడించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ పాఠశాల నందు నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యతోపాటు ,క్రీడలు నేర్పుతున్నామని ఆమె అన్నారు .




అనంతరం విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాహుల్ , పిఈటి ఫణి కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు , టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిఎం (హెచ్.ఆర్.డి) టి.వెంకటరామరెడ్డికి సన్మానం

**రుద్రంపూర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మంగళవారం కొత్తగూడెం కార్పొరేట్ లోని హెచ్.ఆర్.డి డిపార్ట్మెంట్ లో జిఎంగా విధులు నిర్వహిస్తూ ఈ నెల 31న పదవీవిరమణ పొందబోతున్న టి. వెంకటరామరెడ్డికి కొత్తగూడెం ఏరియా జిఎం జిఎం ఎం.షాలెంరాజు పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టి. వెంకటరామరెడ్డి సింగరేణి సంస్థలో 1983 సంవత్సరములో అపాయింట్మెంట్ అయి వివిధ విభాగములో వారు చేసిన సేవలను గుర్తుచేసుకొని వారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణరాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్, వికె సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం శ్రీ రమేష్, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డైరెక్టర్ పాని కలసిన ఏఐటియూసి నాయకులు..

**కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** సింగరేణి హెడ్ ఆఫీసు లో మంగళవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ, కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో డైరెక్టర్ పా ని కలసి మెమోరాండమ్ ఇవ్వడం జరిగిందని, ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ... దీపావళి బోనస్ ను త్వరగా చెల్లించాలని డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు ని కోరగా ఈ నెల 17వ తారీఖులోపు కార్మికుల ఎకౌంట్లలో జమచేస్తామని తెలిపారని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు త్వరలో ఆఫీసు ఆర్డర్లు విడతల వారీగా ఇస్తామని, మెడికల్ బోర్డు ను దీపావళి తర్వాత నిర్వహిస్తామని చెప్పారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె. సారయ్య, కె. వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల సామర్థ్యాల పెంపుదల కోసం కృషి చేయాలి

**- ప్రధానోపాధ్యాయులదే ప్రధాన పాత్ర పోషించాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

పిల్లల సామర్థ్యాల పెంపుదల లో ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి తన బాధ్యత అని, పిల్లల సామర్థ్యాల పెంపుదల కోసం కృషి చేసేటట్లుగా ఉపాధ్యాయులను ఉత్తేజ పరచడం ప్రధానోపాధ్యాయుల బాధ్యత అని, దీనిని విస్మరిస్తే విద్యార్థుల ప్రగతి అగమ్య గోచరం అవుతుందని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల సమాచారం యు డేస్ లో వాస్తవ స్థితి ప్రతిబింబించేటట్లుగా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తమ బోధన సామర్థ్యాలు మెరుగుపరచుకునేటట్లుగా నిరంతరం ఉపాధ్యాయుల ప్రోత్సహిస్తూ ఉన్నతమైన ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాల పర్యవేక్షణ బలోపేతం చేసుకుంటూ ఉపాధ్యాయులకు మంచి సూచనలు సలహాలు ఇస్తూ వారిని ప్రోత్సహించి పిల్లల సామర్థ్యాలు మెరుగుపడేటట్లుగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపట్టి పాఠశాల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా ఉండాలంటే తల్లిదండ్రుల సమావేశాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని, ఈ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులై వారు పనిచేసే పాఠశాలలో, ఆ గ్రామంలో మంచి గుర్తింపు పొందడానికి ఎన్నో అవకాశాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికల రూపొందించుకోవాలని, దీనికోసం గ్రామాల్లోని స్వయం సహాయక బృందాల సహకారంతో పిల్లలకు వివిధ పాఠ్యాంశాలలో సందేహాన్నివృత్తికై ట్యూషన్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి మ్మ మాట్లాడుతూ తరగతి గదిలో ఉన్న ప్రతి విద్యార్థి వివరాలు యూడైస్ లో, ముఖ గుర్తింపు హాజరులో, తప్పనిసరిగా ఉండేటట్లుగా చూడాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకి అందించేటట్లుగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్కె. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్. మాధవరావు, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ కార్యదర్శి బి. నీరజ, జిల్లా ఫైనాన్స్ అధికారి ఏ. జగన్, సి.ఎస్.ఎఫ్ బృంద నాయకుడు నందకిషోర్, అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

# మూగజీవాలకు అనారోగ్యం

**- పీడిస్తున్న లంపి స్కిన్, బ్లూ టంగ్, ఫుట్ రాట్ రోగాలు**

**- నీరసించి మృత్యువాత పడుతున్న జీవాలు**

**- అప్రమత్తమైన పశుసంవర్ధకశాఖ వైద్యులు**

**- నేటి నుంచి నవంబర్ 14 వరకు టీకాల కార్యక్రమం**





**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**

ఈ ఏడాది మూడు నెలల కారణంగా భారీ వర్షాలు... ఎడతెరిపిలేని వానలు.. జన జీవనాన్ని సైతం అతలాకుతలం చేశాయి.. వాతావరణంలోని మార్పుల కారణంగా ప్రమాదకరమైన బ్యాక్టీరియా, వైరస్ కారకాలు వ్యాప్తి చెందాయి. ఇవి మనుషులతో పాటు మూగజీవాల ప్రాణాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. బ్యాక్టీరియా, వైరస్ కారణంగా పశువులు, మేకలు, గొర్రెలు వంటి జీవాలు అనారోగ్యం పాలవుతున్నాయి. నెలరోజుల కాలానికి పైగా మూగజీవాలకు రకరకాల రోగాలు అంటుకుంటున్నాయి. పశువులు ప్రధానంగా లంపి స్కిన్ వ్యాధి బారిన పడుతున్నాయి. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్ర జ్వరం, చర్మంపై, తల, మెడ అవయవాలు, మరియు పొదుగు, నోరు వంటి భాగాలలో గట్టి గడ్డలు ఏర్పడుతున్నాయి. రోజుల తరబడి నీరసించి పోతున్నాయి. ఇకపోతే గేదెలు, మేకలు, గొర్రెలు వంటి జీవాలను గాలికుంటు (ఫుట్ రాట్), బ్లూ టంగ్ వ్యాధులు సోకటంతో జీవాలు అనారోగ్యం పాలై మృత్యువాత పడుతున్నాయి. అంటువ్యాధులు కావడంతో మందలోని గొర్రెలు, మేకలకు వేగంగా వ్యాధి అంటుకుంటుంది. ఈ రోగం బారిన బడిన జీవాలకు తీవ్ర జ్వరం, నోరు, నాలుకపై బొబ్బలు, కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం కారణంగా నడవలేక, ఆహారం తీసుకోలేక నీరసించి చనిపోయే ప్రమాదం కూడా ఏర్పడుతుంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మేకలు గొర్రెలు చనిపోవడంతో పెంపకం దారులు ఆర్థికంగా నష్టపోయి, మదన పడుతున్నారు. మేకలు, గొర్రెల పెంపకం దారులందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడం, కుటుంబాల పోషణ కూడా వీటి పైనే ఆధారపడి ఉండటంతో పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు... జీవాలకు అంటు వ్యాధులు వ్యాప్తి చెందడంతో మండలంలోని జూలూరుపాడు, కాకర్ల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలోని పశు వైద్యులు ముందుగానే అప్రమత్తమయ్యారు. నల్లజాతి, తెల్లజాతి పశువులకు వ్యాప్తి చెందిన లంపి స్కిన్ వ్యాధి నివారణ కోసం సిబ్బందితో కలిసి గ్రామాల్లో సేవలందించారు. ఆ శాఖ ఇటీవలి గణాంకాల ప్రకారం మండలంలో తెల్లజాతి పశువులు 8600, నల్లజాతి పశువులు 6700, గొర్రెలు10800, మేకలు 6500 వరకు ఉన్నాయి. ఈ సందర్భంగా జూలూరుపాడు పశు వైద్యాధికారి సాయిరాం సందీప్ మాట్లాడుతూ, పశువుల్లో లంపి స్కిన్ వ్యాధి తగ్గుముఖం పట్టిందన్నారు. అత్యధిక వర్షాల కారణంగా జీవాల్లో గాలికుంటు, బ్లూ టంగ్ వ్యాధులు వేగంగా సోకుతుందని తెలిపారు. ఇప్పటికే అంటు రోగాల బారిన పడిన జీవాలకు సరైన సమయంలో వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక అక్టోబర్ 15వ తేదీ నుంచి నవంబర్ 14 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేసే ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇద్దరు డాక్టర్లు, 15 మంది జేవీవోలు, ఓఎస్ లు తో కూడిన ఆరు బృందాలు ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో ఈ కార్యక్రమంలో పాల్గొని సేవలు అందిస్తారని తెలిపారు. అన్ని పశువులు, జీవాలకు టీకాలను వేయడంతో పాటు రోగం బారిన పడిన మూగజీవాల పట్ల తీసుకోవలసిన వైద్య సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పశువులు, జీవాల పోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



జూలూరుపాడు పశువైద్యాధికారి.... డాక్టర్ సాయిరాం సందీప్



జీవాల పెంపకం దారుడు నరసింహారావు (పాపకొల్లు)




# రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో మీనాక్షి ప్రతిభ...

**- అభినందించిన త్రివేణి డైరెక్టర్లు గొల్లపూడి జగదీశ్, వీరేంద్ర చౌదరి**

**లక్ష్మీ మ్రదేవిపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



స్థానిక లక్ష్మీ మ్రదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని జి. మీనాక్షి ఖీ4వ తెలంగాణ రాష్ట్రస్థాయి యోగ పోటీలు హైద్రాబాద్, మణికొండలోని బాష్యం బ్లూమ్స్ స్కూల్ వేదికగా ఆది యోగ పరమేశ్వర యోగ పౌండెషన్ వారు నిర్వహించిన పోటీలలో అండర్ 11సంవత్సరాల కేటగిరిలోఖి స్వర్ణపతకం కైవసం చేసుకున్న విద్యార్థిని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు యోగ, క్రీడారంగములోను రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ.కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లమాటున ఇసుక తోడేస్తున్న తోడేళ్లు

**- షెడ్యూలు ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణ**

**- ఏజెన్సీలో పిసా వాల్టా చట్టాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు**

**- గ్రామపంచాయతీ ప్రజల అనుమతి లేకుండా అధికారుల దౌర్జన్యం**

**- తక్షణమే ఇసుక ర్యాంపులు నిలిపివేయాలి**

**- మాజీ ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి**

**ఆళ్లపల్లి 14 అక్టోబర్ ప్రభాతవార్త:**


మండల కేంద్రంలో అధికారులు ఇష్ట రాజ్యంతో ఇసుకతోడెళ్లతో చేతులు కలిపి ఇష్టానుసారంగా రెండు నెలల నుండి రాత్రి పగులు అని తేడా లేకుండా ఇష్టం వచ్చినట్టు ఇప్పటికే రెండువేల ట్రాక్టర్లను పైగా అక్రమంగా ఇసుక రవాణా చేశారని ఇక ఆ పప్పులు సాగవని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో ఉన్న కిన్నెరసాని నది ఒక పరివాహక ప్రాంతంగా ఎంతో ఆహ్లాదకరంగా ఉండే గ్రామాలలో ఆదివాసి గిరిజనలు ఈ పకృతి వడిలో జీవించడానికి ఎంతో వరంగా భావిస్తారు. కానీ ఈ ప్రకృతి ఒడిలో ఉన్న కిన్నెరసాని నది వాగు ఉండటం ఆదివాసులకు శాపంగా మారిందని ఈ కిన్నెరసాని వాగులో ఉండే ఇసుక కోసం అధికారులు వందల సంఖ్యలో ట్రాక్టర్లతో రాయిపాడు గ్రామాలు చుట్టుముట్టి ఇక కాసుల కోసం అధికారులు ఆగమేఘాల మీద చట్టాలను ఉల్లంఘించి మరీ కూపన్లు జారీ చేస్తున్నారని వార మండిపడ్డారు ఇక అలా జరగడానికి వీలు లేదని షెడ్డుల ప్రాంతాలలో సహజ వనరులైన ఇసుక రవాణా చేయాలి అంటే పిసా వాల్టా చట్టాలను అనుగుణంగా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి వారు ఒప్పుకొని తీర్మానం చేస్తే నే తప్ప ఇసుక తీసుకుపోయే అధికారం ఎవరికి లేదని వారన్నారు కానీ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు లేని సాకుతో ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కి అతిక్రమిస్తే సహించేది లేదని ఊరుకునేది లేదని వారు మండిపడ్డారు తక్షణమే ఇసుక అక్రమ రవాణా ఆపివేయాలని పిసా తిర్మాలు లేకుండా ఇసుక తవ్వకాలను నిర్వహించొద్దని మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆదివాసి యూత్ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి యూత్ పాల్గొన్నారు.



# విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోండి

**- ఏఈ నరసింహారావు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



నేడు సుజాతనగర్ విద్యుత్ ఉపకేంద్రం నందు చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించే విద్యుత్ వినియోగదారుల సదస్సును మండల విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని చంద్రుగొం విద్యుత్ శాఖ ఏఈ నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల విద్యుత్ వినియోగదారుల కలిపి సదస్సును సుజాతనగర్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు చంద్రుగొండ. అన్నపరెడ్డిపల్లి జూలూరుపాడు సుజాతనగర్ నాలుగు మండలాల విద్యుత్ వినియోగదారులు సుజాతనగర్ విద్యుత్ ఉపకేంద్రునందు మంగళవారం ఉదయం 10:30 నుండి 1:00 వరకు లోకల్ కోర్టు ఏర్పర్చినట్లు టి జిఎన్ పి డిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాల్ చారి. అందుబాటులో ఉంటారు కావున చంటి గుండు మండలంలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావలసిందిగా తెలిపారు ఉదాహరణ కు విద్యుత్ పునరుద్ధరణ కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం లో వోల్టేజ్ హెచ్ తగ్గులు డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంచుదల లోపాలు ఉన్న మీటర్లు మార్చడం నూతన సర్వీసులు మంజూరు అదనపు లోడు క్రమబద్ధీకరణ సర్వీసులు పేరు మార్పు వాడకాన్ని హెచ్చు మొత్తంలో గల బిల్లులు కేటగిరీ మార్పు సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు ఈ ఫిర్యాదులు ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడుచున్నవి అని ఆయన తెలిపారు కావున ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ వేణుగోపాల చారి తో పాటు కే రమేష్ టెక్నికల్ నెంబర్ మరియు ఎన్ దేవేందర్ ఎం రామారావు తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

# విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించిన వైద్యురాలు ప్రియాంక

**- సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల్లో వైద్య శిబిరం**

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 14(ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు.విద్యార్థులకు చికిత్సలు అందించి.వ్యక్తిగత శుభ్రత గూర్చిఅవగాహన కల్పించారు.డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు బారిన విద్యార్థులు పడకుండా అన్నపురెడ్డిపల్లి మండలంలోని గురుకుల కళాశాలల్లో...వసతి గృహాల్లో... దోమల నివారణకు పైరత్రం మందును పిచికారి చేయించారు.విద్యార్థులు ఆరోగ్య స్పృహను పెంపొందించుకోని. వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని. వైద్యురాలు ప్రియాంక అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు ప్రియాంక, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు, హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు,హెల్త్ అసిస్టెంట్లు రామదాసు, కోటేశ్వరరావు, ఎమ్ఎల్హెచ్పి సోనియా, అధ్యాపకులు, ఆశాకార్యకర్తలు కరుణ, బేబీ, నాగమణి, నాగేశ్వరి తదితరులు ఉన్నారు.

# కనీస వసతులు లేవని రోడ్డెక్కిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

- అసంపూర్తి భవనంపై యడవల్లి స్కూల్ విద్యార్థుల ఆవేదన
- డిప్యూటీ సీఎం సారు మా పాఠశాల భవనం త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోండి సారు

ప్రభాతవార్త ముదిగొండ:





ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవన నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు మంగళవారం పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. "మా పాఠశాల భవనాన్ని పూర్తి చేయండి సారు", "ఇక్కడ చదువుకునేది అంతా పేద విద్యార్థులమే" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు ప్రతి ఒక్కరి మనసును కలిచివేశాయి.ప్రస్తుతం ఈ పాఠశాల ప్రాంగణంలో మొత్తం 240 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు.రెండు స్కూల్లు ఒకేచోట కలిసి ఉండటంతో తరగతుల నిర్వహణలో గందరగోళం నెలకొంది. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ క్లాసులు నిర్వహించేందుకు తగిన వసతి లేకపోవడం వల్ల వారి శిక్షణ తీవ్రంగా ప్రభావితమవుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం˜మనబడి – మన ఊర్రు పథకం కింద ప్రారంభించిన హైస్కూల్ నూతన భవన నిర్మాణం, నిధుల ఎద్దడి కారణంగా మధ్యలోనే నిలిచిపోయింది. అప్పటి నుండి నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి, విద్యార్థులు ఇరుకైన గదుల్లో చదువుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు.పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు లేకపోవడంతో క్రీడల్లో కూడా తమకు సరైన ప్రాధాన్యత ఉండటం లేదని విద్యార్థులు వాపోతున్నారు.ఈ సమస్యపై, మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తక్షణమే స్పందించి, తమ పాఠశాల సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరారు. విద్యారంగాన్ని ప్రాధాన్యంగా తీసుకుని, తమ పిల్లల భవిష్యత్తును కాపాడేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రతిభకు నల్లమోతు ప్రోత్సాహకం..

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 14 :

నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024 25 విద్యా సంవత్సరంగాను 10వ తరగతిలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన మడుపల్లి నివేదిత ,కిలారి స్పందనలకు ఎన్నారై పౌండేషన్ ఆధ్వర్యంలో 40 వేల రూపాయల నగదును మంగళవారం పారితోషికం అందజేశారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కీర్తిశేషులు భయాన తులసమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు నల్లమోతు కిషోర్ ఆర్థిక చేయుత అందించారు గత కొన్నేళ్లుగా కిషోర్ ఈ సాంప్రదాయాన్ని పాటిస్తూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని వారు తెలిపారు పిల్లల భవితకు అండగా నిలుస్తున్న దాత నల్లమోతు కిషోర్ తో పాటు ఎన్నారై ఫౌండేషన్ సంస్థకు విద్యార్థులు తల్లిదండ్రులు ఇతరులు అభినందనలు తెలిపారు ఈ




కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు ఎన్నారై పౌండేషన్ ప్రతినిధులు మునుకుంట్ల సుబ్బారావు గ్రామస్తులు వంకాయలపాటి సత్యనారాయణ అంబటి వెంకటేశ్వరరావు ఆలస్యం బసవయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మానవ అక్రమ రవాణ నిర్మూలిద్దాం...

- ఏఎంఓ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ..
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..

కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ భద్రాద్రి కొత్తగూడెం హాల్ నందు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా డిస్ట్రిక్ట్ కలెక్టరు జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... నేను కలెక్టర్ ట్రైనింగ్ లో ఉన్నపుడు ఈ ప్రజ్వల సునీత కృష్ణన్ మాటల వల్ల చాలా విషయాలు తెలుసుకున్న,ఈ అక్రమ రవాణా అనేది చాలా రకాలుగా,చాలా పద్ధతిలో జరుగుతుంది, దీనిని మనం అందరం కలిసి నివారించాలి. ఏ ఎం ఓ నాగరాజు మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో మరియు విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణలా తో పాటు, సామజిక కారణాలు దోహదం చేస్తాయి, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారు, కాబట్టి మన డిపార్ట్మెంట్ జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్రమతం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చు. చట్టాల పైన అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్యశృతి మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షి ంచు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మబడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 32 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగింది. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముక్యంగా విద్యార్థులు అనవసరం అయినా అప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ చెన్నకేశవులు మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా, చట్టాలు సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా ఆర్పీ మోలిక మాట్లాడుతూ.. బాలబాలికల పై జరుగుతున్న లైగిక నేరాల గురించి మాట్లాడం జరిగింది పిల్లలతోని మనం ఎలా ఉండాలి, ఎలా రక్షి ంచాలి అనే అంశం పై మాట్లాడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి , ఆర్పీ మోలిక, అసిస్టెంట్ కోఆర్డినేటర్ చెన్నకేశవులు, జిల్లా లోని స్కూల్స్ నుండి స్కూల్ అసిస్టెంట్ టీచర్లు పాల్గొన్నారు.




# నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు...

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 14 :



ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి కి ఇరువైపులా భారీ వాహనాలను నిలిపి నిబంధనలను అతిక్రమిస్తే ఆట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వీరేందర్ తెలిపారు మండల పరిధిలోని పందిలపల్లి గ్రామ శివారులో మంగళవారం రోడ్డుకి ఇరువైపులా భారీ లారీలు నిలపడంతో వారికి జరిమాన విధించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రధాన రహదారి వెంట భారీ వాహనాలు నిలపడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అటుగా వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు అంతేకాకుండా రోడ్డుపైన రహదారికి పక్కన అకారణంగా వాహానాలను నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఇట్టి నిబంధనలను పాటించకుండా అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# గులాబీ పార్టీకి కార్యకర్తలే అండ

- కాంగ్రెస్ నుంచి పలు కుటుంబలు టిఆర్ఎస్‌లో చేరిక

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 14 :



టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అండని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ సర్పంచ్ బండి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం అని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ పార్టీ పల్లెల్లో ఎగరాలని ఆ తరహాలో కార్యకర్తలు పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరాములు మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు నాయకులు వంకాయలపాటి లచ్చయ్య , మంకెన రమేష్ సామినేని అప్పారావు,షేక్ మదర్ గోగుల నరసింహారావు,మీరా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి బోనస్ చెల్లింపు తేదీని ప్రకటించాలి

-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి


**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14 :** సింగరేణి కార్మికులకు దీపావలి బోనస్ చెల్లింపు తేదీని ప్రకటించాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగలవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దీపావళి పండుగ సమీపిస్తున్నప్పటికీ బోనస్ చెల్లింపు తేదీపై యాజమాన్యం వారు ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవడంతో సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, జంగం రాజ్‌కుమార్, ముకేష్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడి కృషికి ప్రశంస

**-రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ చేతులమీదుగా ప్రశంసాపత్రం**









దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తాను ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాఠశాలలోని విద్యార్థులకు మౌళిక వసతుల కల్పనలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు ఆ ప్రధానోపాధ్యాయుడు చేసిన కృషికి ఫలితంగా తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాడైరెక్టర్ నవీన్‌నికోలాస్ చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వివరాలలోకి వెళితే ... భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి సమన్వయంతో ఇన్ఫోసిస్ సీఎస్ఆర్ నిధుల సహాయంతో ఆ పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను నిర్మించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా బాధ్యతలు తీసుకున్న బెక్కంటి శ్రీనివాసరావు ఐటీసీ పీఎస్‌పీడీ సారపాక, సీఎస్ఆర్ నిధులతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వాష్ బేషన్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. పాఠశాలలో నీటి సమస్యలు తలెత్తగా గుర్తించిన ప్రధానోపాధ్యాయుడు తన సిబ్బందితో కలిసి 15 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న నీటి బావిని శుభ్రం చేసి పాఠశాల విద్యార్థులకు నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. పాఠశాల ఆహ్లాదకరవాతావరణం తీసుకువచ్చేలా మొక్కలు నాటి పచ్చదనంగా మార్చారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా తోటి సిబ్బంది సహాయ సహకారాలతో ఆ ఘనత సాధించారు. విద్యార్థుల సౌకర్యం స్వచ్ఛంద సేవా సంస్థలు, సీఎస్ఆర్ నిధులు తీసుకురావడానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ను హైద్రాబాద్‌లోని విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంలో డైరెక్టర్ నవీన్ నికోలాస్ శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి పాఠశాల అభివృద్ధికి కృషిచేసినందుకు గాను ఆయనను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు తమ పాఠశాలలను సొంత ఇల్లుగా భావించి పాఠశాల సౌకర్యాలను మెరుగుపరచేందుకు కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని డైరెక్టర్ తెలిపారు.

# కాలం చెల్లిన కాస్మోటిక్స్ అమ్మకం...

**-ముఖంపై దద్దుర్లు మంటలు...**
**-ప్రశ్నించినందుకు మహిళపై ఎదురుదాడి...**
**-మీరే చూసుకొని పూసుకోవాలి కదా అంటూ ఉచిత సలహా..**
**-వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయనున్న మహిళ...**








కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త: శరీర సౌందర్యం కోసం ఆడవారు పలు రకాల ఫేస్ క్రీమ్ లు కాస్మోటిక్ వాడుతుంటారు... వివిధ రకాల రసాయనాలతో తయారయ్యే ఫేస్ క్రీమ్ లు కాస్మోటిక్ కొనుగోలు చేసే ముందు వాటి యొక్క ఎక్స్పైరీ డేట్ పరిశీలించి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. జిగేలుమనే లైట్లు అద్దాల సెట్టింగ్లకు మోసపోయి ఏమరపాటు లో... లేక షాపు యజమాని మన వాడేలే అని ఎక్స్పైరీ తేదీ చూసుకోకుండా కొనుగోలు చేసి వాడినట్లయితే చర్మ సమస్యలతో పాటు శరీరంపై దుష్ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు... ఇలాంటి సంఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళితే... కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఆదివారం రోజు కొత్తగూడెం చిన్న బజార్లోని ఒక ఫ్యాన్సీ షాప్ కి వెళ్లి ఫేస్ క్రీమ్ తో పాటు మరికొన్ని వస్తువులు కొనుగోలు చేసింది. ఈ క్రమంలో సదరు మహిళ ఫేస్ క్రీమ్ కి సంబంధించిన ప్యాకింగ్ మీద తయారు చేసిన తేదీ, ఎక్స్పైరీ డేట్ లేకపోవడంతో షాప్ యజమానిని ప్రశ్నించింది... దీంతో షాపు యజమాని ఏం పర్వాలేదు కొత్తసరికే అంటూ బదులు ఇవ్వడంతో షాపు యజమాని మాటలు నమ్మి కొనుగోలు చేసింది. ఇంటికి వెళ్ళాక మరుసటి రోజు ప్యాకింగ్ ఓపెన్ చేసి ఫేస్ క్రీమ్ రాసుకున్న ఐదు నిమిషాలకే ముఖం మీద దద్దుర్లు రావడం విపరీతంగా మంట పుట్టడంతో తన చర్మానికి ఏం జరుగుతుందో తెలియని అయోమయం స్థితిలోనికి వెళ్ళిపోయింది. వెంటనే వేడి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుని ఫేస్ క్రీమ్ బాటిల్ ని క్షుణ్ణంగా పరిశీలించిన మహిళ అవాక్కయింది. తాను కొనుగోలు చేసిన ఫేస్ క్రీమ్ డిసెంబర్ 2024వ సంవత్సరం నాటికే ఎక్స్పైరీ అయిపోవడంతో షాపు యజమాని తనని మోసం చేసినట్లుగా గుర్తించింది. కాలం చెల్లిన ఫేస్ క్రీమ్ తనకి ఎందుకు అమ్మిందంటూ షాపు యజమాని నిలదీసిన మహిళకు చేదు అనుభవం ఎదురయింది.

**మీరే చూసుకొని పూసుకోవాలి కదా అంటూ ఉచిత సలహా..**

ఏదో పొరపాటులో తప్పు జరిగిపోయిందని చెప్పి సరిదిద్దుకోవాల్సిన యజమాని అలా కాకుండా మేము ఇస్తే నువ్వు చూసుకుని పూసుకోవాలి కదా అంటూ ఎదురుదాడికి దిగాడు నీకు కావాలంటే డబ్బులు తిరిగి ఇచ్చేస్తాను లేదంటే వేరే ఏదైనా వస్తువు తీసుకోండి అంటూ వ్యంగ్యంగా బదులిచ్చాడు, షాపు యజమాని ప్రవర్తనకు విస్తుపోయిన మహిళ వినియోగదారుల ఫోరంకు సమాచారం అందించింది. దీంతో అక్కడికి చేరుకున్న వినియోగదారుల ఫోరం సభ్యుడు షాప్ లో ఉన్న కాస్మోటిక్ ను పరిశీలించి చూడగా సదరు మహిళ కొనుగోలు చేసిన కాలం చెల్లిన ఫేస్ క్రీమ్ లాంటివి మరెన్నో రాక్స్ లో పెట్టి అమ్ముతున్నట్లుగా గుర్తించారు. కాలం చెల్లిన వస్తువులు ఎందుకు సెల్ఫ్ లలో పెట్టి అమ్ముతున్నా రని యజమానిని ప్రశ్నించగా షాపులో పనిచేసే వారికి అవగాహన లేదని ఇప్పుడే తీసేస్తామంటూ బదులిచ్చాడు. కాలం చెల్లిన పలు రకాల వస్తువులను ఒక డబ్బాలో వేసి నగరం దొరకే అమ్ముతున్నట్లుగా గుర్తించారు. కాలం చెల్లిన కాస్మోటిక్స్ అమ్మకాలు జరిపినందుకు వినియోదారుల ఫోరంలో సదరు మహిళ ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కొత్తగూడెం చిన్న బజార్లో గల పలు ఫ్యాన్సీ షాపుల్లో ఈ తరహా మోసాలు జరగడం సర్వ సాధారణమే అన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్తగూడెం చిన్న బజార్లో గల ఫ్యాన్సీ షాపుల్లో తనిఖీలు చేపట్టి యజమానుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

**షాపు యజమాని రంజిత్ వివరణ..**



కాలం చెల్లిన కాస్మోటిక్ విక్రయంపై షాపు యజమానిని వివరణ కోరగా గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం చిన్న బజార్లో ఫ్యాన్సీ షాపు వ్యాపారం నిర్వహిస్తూ వచ్చాము. ఏ ఉద్దేశపూర్వకంగా వినియోగదారుని మోసం చేయాలన్న ఆలోచన తమకు లేదని తెలిపారు. సదరు మహిళా సైతం గత కొన్ని సంవత్సరాలుగా తమ షాపులోనే వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేస్తారని ఇప్పుడు మాత్రం పనివారు పొరపాటున తనకు కాలం చెల్లిన వస్తువు ఇవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సదరు మహిళకి తాను కొనుగోలు చేసిన ఖరీదుకు వేరే ఏ వస్తువైనా ఇస్తామని లేదంటే డబ్బులు కూడా తిరిగి చెల్లిస్తామని చెప్పిన తాను వినలేదని తెలిపారు.

# హాస్టల్ భవనాల పరిశీలన...

**ఇంజనీరింగ్ విభాగం అంచనాలను రూపొందించాలి**
**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కొత్తగూడెం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం క్యాంపస్ లో ఉన్న 100 మంది విద్యార్థులకు నిర్మించబడిన హాస్టల్ భవనంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ హాస్టల్ భవనం ను ఉపయోగించుకునేటకు అవకాశాలను పరిశీలించి, ప్రతిపాదనలుసమర్పించాలని బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారులను ఆదేశించడం జరిగినది. ఆదేవిధంగా వాటికనుగుణంగా ఇంజనీరింగ్ విభాగం వారు అంచనా లను రూపొందించాలని ఆదేశించారు. తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం ను కూడా పరిశీలించి అక్కడి భవనం లను వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా ప్రపోజల్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరగతి గదిలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారి నోట్ బుక్స్ ను పరిశీలించారు. పాఠశాలకు కావలసిన చిన్న చిన్న మరమ్మత్తులను స్కూల్ గ్రాంటు ను వినియోగించుకొని చేయించు కోవాలని, పాఠశాల పరిశుభ్రతను మరియు మొక్కల పెంపకాన్ని స్వచ్ఛ మిత్రలతో ఎప్పటికప్పుడు చేయించాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాల యొక్క స్థలమునకు సంబంధించిన హద్దులను నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చూడాలని కొత్తగూడెం తాసిల్దార్ కి సూచించారు. ఈ సందర్భంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి శ్రీలత , బీసీ గురుకుల ఆర్ సి ఓ రాంబాబు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, ఇంజనీర్లు చారి, రాజగోపాల్ ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపది తదితరులు పాల్గొన్నారు.

## శారీరిక వ్యాయామం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది

**సిఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా కార్యక్రమం**



చర్ల, అక్టోబర్ 14 (ప్రభాతవార్త ) శారీరక వ్యాయామం తో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరూ శరీరానికి తప్పని సరిగా శ్రమ కలిగించాలని సిఆర్పీఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని సత్యనారాయణపురంలో సిఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక వ్యాయామం మానసిక ఒత్తిడిని తొలగిస్తుందని ఇది తీవ్రమైన వ్యాధులను నివారించడంలో సహాయపడుతుందని దీర్ఘాయువు కోసం శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. అంతేకాకుండా లైఫ్స్టైల్ డిసార్డర్స్ (జీవనశైలి సంబంధిత వ్యాధులు) మానసిక రుగ్మతలు ఆందోళన వంటి సమస్యలను తగ్గించడంలో వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం డిప్యూటీ కమాండెంట్ రాజేష్ ద్గ్రా మాట్లాడుతూ వ్యాయామం ఊపిరితిత్తులు మరియు గుండె పనితీరును మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడుతుందని ఆరోగ్యం వివరించారు. ప్రజలు అందరూ ఫిట్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు నరేంద్ర కుమార్ యాదవ్ కృష్ణ కుమార్ సింగ్ సిఆర్పీఎఫ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఇన్ఫార్మర్ నెపంతో బిజెపి కార్యకర్తను హత్య చేసిన మావోయిస్టులు

**బీజాపూర్ జిల్లాలో ఘటన**



చర్ల,అక్టోబర్ 14,( ప్రభాతవార్త ) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఇన్ఫార్మర్ నెపంతో బిజెపి కార్యకర్త పూనెం సత్యం ను మావోయిస్టులు హత్యచేసారు. సంఘటన ప్రదేశంలో కరపత్రాన్ని వదిలేసి వెళ్లారు. ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం 2026 మార్చి 31 నాటికి మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా పావులు కదుపుతుందని అందులో భాగంగా గ్రామాలలో కొరియర్ వ్యవస్థను బలోపేతం చేసుకొని వారి ఆధారంగా దళాల ఆచూకి తెలుసుకొని సెర్చ్ ఆపరేషన్ చేపట్టి మట్టు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులకు కొరియర్లుగా పనిచేసే వారికి ఇదే గుణపాఠం చెప్తామని మద్దేడు కమిటీ పేరిట అక్కడ వదిలి వెళ్లిన లేఖలో పేర్కొన్నారు.

# నగరంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 14(ప్రభాతవార్త):**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో స్థానిక 52,58 వ డివిజన్ల నందు కళ్యాణి లక్ష్మీ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ , పాలనాధికారి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్ చార్జ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, డివిజన్ నాయకులు సోమిరెడ్డి ఉపెందర్ రెడ్డి, నల్లమల్ల వేణు,



కుంచెపు ఆశయ్య, గడ్డం వెంకటయ్య, బాబు సీతమ్మ పాల్గొన్నారు..

# కృషి విజ్ఞాన కేంద్రం నందు రైతు సదస్సు

## - పత్తి, మిర్చి, మొక్కజొన్న, వరి పంటలపై అవగాహన సదస్సు

**ఖమ్మం గాంధీ చౌక్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త) :**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకు మంగళవారం వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించడం జరిగినది. రైతులకు పత్తి,మిర్చి, మొక్కజొన్న, వరి కూరగాయలు, పామ్ ఆయిల్ పంటలపై సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే నానో యూరియా మీద స్టాల్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కలిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ హేమంత్




కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష సైంటిస్టులు, ఫెసిలిటేటరూ (రిటైర్డ్ ఏడీఏ) జైపాల్, రంజిత్, ప్రియాంక, ఖమ్మం జిల్లా అగ్రి ఇన్పుట్ డీలర్స్ 80 మంది పాల్గొన్నారు.

# సామాజిక సేవలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని

## - కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వేదికగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ పట్ల అవగాహన పెంచడం ప్రోగ్రాం ఆఫీసర్ బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు ఇప్పుడు ఎన్ ఎస్ ఎస్ తో పాటు మేరా యువ భారత్ అనుసంధానమైంది అన్నారు. మై భారత్ ఎన్ఎస్ఎస్ అనుసంధానం వల్ల ఎక్కువ మంది విద్యార్థులను భాగస్వాములను చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్ఎస్ పీఓ లు అందరూ గుర్తించి ఎక్కువ మంది విద్యార్థులను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ లకు అభినందనలు తెలియజేశారు.




ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు పెంచేందుకు యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని, ప్రతి యూనిట్ బాధ్యతగా పనిచేసి విద్యార్థులలో సామాజిక సేవ పట్ల అంకితభావంతో పనిచేయాలని తద్వారా గ్రామాలలో మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లా మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనంద్ బాబు, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ నవీన్ బాబు, గాయత్రీ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ కె సునీల్ కుమార్, డైరెక్టర్ కుటుంబరావు, ఎన్ ఎస్ ఎస్ పీఓ ఎస్ జయప్రద, వివిధ కళాశాలల పీఓ లు పాల్గొన్నారు.

# యోగాసనలో సర్వజ్ఞ విద్యార్థుల అద్భుత ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణం వీడీవోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు యోగాసన పోటీల్లో అద్భుతమైన ప్రదర్శనతో పతకాలను సాధించారు. రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో అండర్8 విభాగంలో పాల్గొన్న ఈ చిన్నారులు స్వర్ణ, రజత పతకాలను కైవసం చేసుకుని పాఠశాలకు, ఖమ్మం జిల్లాకు గొప్ప కీర్తిని తెచ్చారు.ఖిఆది యోగా పరమేశ్వరా యోగా ఫౌండేషన్ఖి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మణికొండలో గల భాష్యం బ్లూమ్స్ స్కూల్ వేదికగా ఈ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులతో పోటీపడి, సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు తమ యోగాసనాలలో పరిపూర్ణత, ఏకాగ్రత సమన్వయాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం




వ్యాయామం కాదని, అది మనస్సు, శరీరం మరియు ఆత్మల సంపూర్ణ సమన్వయానికి నిదర్శనమని ఈ చిన్నారులు తమ విజయంతో నిరూపించారు. మా విద్యార్థులు చిన్న వయస్సులోనే యోగాలో ఇంతటి గొప్ప నైపుణ్యాన్ని ప్రదర్శించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలి...

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## - క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 14(ప్రభాతవార్త):**

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ క్రింద జిల్లాలో అనుమతులు, రెన్యువల్స్ కోసం వచ్చిన దరఖాస్తులలో ఆమోదించినవి, తిరస్కరించిన, పెండింగ్ లో ఉన్న వాటిపై వైద్య అధికారులతో సమీక్షి ంచారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఆసుపత్రులను సీజ్ చేసిన తర్వాత కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులలో సరైన ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలని అధికారులకు తెలిపారు. కౌంటర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సిపి, లా అండ్ ఆర్డర్ డిసిపి అభిప్రాయం తీసుకుని పక్కాగా ఉండేలా దాఖలు చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాల కొనుగోలు నిబంధనల ప్రకారం జరగాలని, పరికరాలను నేరుగా నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని, పెద్ద యంత్రాలు కొనుగోలు ఈ ప్రొక్యూర్ మెంట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందునాయక్, ఐఎంఏ అధ్యక్షులు డా. రెహానా బేగం, ప్రోగ్రాం అధికారులు వెంకట రమణ, రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్ గౌడ్, అధికారులు, తదితరులు




# ఖమ్మం నగరంలో కమిషనర్ శానిటేషన్ విసిట్

## - నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 14:**



ఖమ్మం నగరంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఐ.ఏ.ఎస్ ఈరోజు విస్తృతంగా శానిటేషన్ విసిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన రోడ్లతో పాటు పలు ప్రాంతాలను స్వయంగా సందర్శించి శుభ్రత పనులను పరిశీలించారు.మమతా రోడ్, చెరువు బజార్, బోనకల్ రోడ్, ముస్తఫా నగర్, దంసలాపురం రోడ్, శ్రీనివాస్ నగర్ మరియు ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు ఎలా జరుగుతున్నాయో ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బోనకల్ రోడ్ లోని పబ్లిక్ టాయిలెట్స్ ను తనిఖీ చేసిన కమిషనర్, అవి ప్రతి రోజూ తెరిచి ఉంచి పూర్తిగా శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టాయిలెట్స్ మూసి ఉంచిన సందర్భాల్లో లేదా శుభ్రత లోపించిన చోట్ల సంబంధిత అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ముస్తఫా నగర్ నుండి దంసలాపురం రోడ్డు వరకు రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలు, భూషర్స్, చెత్త, వ్యర్థాలను తొలగించి రహదారిని పూర్తిగా శుభ్రం చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ప్రకాష్ నగర్ వైపు వెళ్లే రోడ్డు డివైడర్ పక్కన మరియు రోడ్డు ఇరువైపులా మట్టి, చెత్త లేకుండా శుభ్రత కొనసాగించాలని సూచించారు.ప్రకాశ్ నగర్ బ్రిడ్జ్ ప్రాంతాన్ని కూడా పరిశీలించిన కమిషనర్ , బ్రిడ్జ్ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక గ్యాంగ్ ఏర్పాటు చేసి ప్రతిరోజు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎక్కడా చెత్త, దూళి లేదా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అంతేకాకుండా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి ప్రవేశించే ప్రతి రోడ్డు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు."నగరంలో ఎక్కడైనా శుభ్రత లోపిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవు" అని కమిషనర్ హెచ్చరించారు.తదుపరి కమిషనర్ 18వ డివిజన్‌లో పర్యటించారు. అక్కడ రోడ్లు శుభ్రంగా లేవని గమనించిన ఆయన, శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు జవాన్ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది ఫస్ట్ అండ్ లాస్ట్ వార్నింగ్" అని స్పష్టం చేస్తూ, తదుపరి పర్యటనలో మార్పు కనిపించకపోతే ఇద్దరిపైనా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ఆ డివిజన్ పరిధిలో ఉన్న ఖాళీ ప్లాట్లు పూర్తిగా శుభ్రం చేయించారా లేదా అనే విషయాన్ని కమిషనర్ ప్రశ్నించారు. శుభ్రం చేయని యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఖాళీ ప్లాట్లను శుభ్రం చేయని యజమానులపై చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్ల పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యం కనబరిచిన శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు జవాన్లపై కూడా కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు.కమిషనర్ పర్యటనతో అధికారులు అప్రమత్తమై, నగర పరిశుభ్రత పనులను మరింత వేగవంతం చేస్తున్నారు. నగరం పరిశుభ్రంగా, పర్యావరణహితంగా ఉండేలా ప్రతి విభాగం సక్రమంగా పనిచేయాలని ఆయన సూచించారు.



## సింగరేణి అస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం అస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అస్పత్రి డీవైసీఎంవో డాక్టర్ జ్యోతిర్మయిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్, యంవీ రామనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, దాట్ల సందీప్, శనిగరపు కుమారస్వామి, సాయి ప్రకాశ్ చారి, రవికుమార్, శ్రీనివాసరావు,



రవి, రత్నం శివకుమార్, రామారావు, దండు విజయ్‌కుమార్, నరహరి, రవిశంకర్, కోటేశ్వరరావు, సుధాకర్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల25న మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా

**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:

ఈ నెల 25న మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో జాబ్ మేళాను నిరుద్యోగులైన గిరిజన యువతకు మెదక్ ఇంటిగ్రేటెడ్ కన్స్యూమర్ గూడ్స్ తయారీ, లాజిస్టిక్ గండుపల్లి వారి ఆధ్వర్యంలో మణుగూరు ప్రభుత్వం ఐటీఐ సారధ్యంలో నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.



రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఇంటర్ ఒకేషనల్, ఐటీఐ చేసి వయస్సు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలు ఉన్నవారు మిషన్ ఆపరేటర్ పోస్టులకు అర్హులని, ముఖ్యంగా గిరిజన మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడునని అన్నారు. ఇందులో 40 మందికి అవకాశం కలదని, ఆసక్తిగల గిరిజన యువతి యువకులు ఈనెల 15న మణుగూరు ఐటీఐ ఆవరణంలో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని సెలక్ట్ అయిన అభ్యర్థులు ఏసీఎంఎల్ మెదక్ జిల్లాలో పని చేయవల్సి ఉంటుందని ఆయన ప్రకటనలో తెలిపారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14 :** ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆటోయూనియన్ సురక్షా బస్టాండ్ అడ్డా మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఆటో కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు.మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఆటో కార్మికులకు అందజేయాలన్నారు. ఈ



సమావేశంలో మణుగూరు మండల, పట్టణ సీపీఐ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, భిక్షం, జీవీ, సీతారాములు, తోట రమేష్, సతీష్, సత్యనారాయణ, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14 :** గిరిజ వసతి గృహాల్లో పనిచేసే వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో నిర్వహించిన నిరసన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వర్కర్లు సమ్మె చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడతున్నారని, గిరిజన వసతి గృహాల్లో పని చేస్తున్న డైలీవేజ్, అవుట్ సోర్సింగ్ వర్కర్ల



సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాము, ప్రేమ్‌కిరణ్, మోహన్‌సాయి, తరుణ్, చరణ్, కౌశిక్, రోహిత్ తేజా, హరీష్, లక్ష్మీ నర్సింహా, జ్యోతీష్, అనురూప్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14 :

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో సుమారు గంటపాటు సమావేశం నిర్వహించి రికార్డులను తనిఖీ చేశారు. పిర్యాదు దారులు స్టేషన్‌కు వచ్చినప్పుడు స్నేహపూర్వకంగా వారితో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి, ఎస్ హెచ్‌వో పాటి నాగబాబు, ఎస్సై నగేష్, సిబ్బంది



తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**- మణుగూరు జడ్జి సూరి రెడ్డి**

పినపాక,ప్రభాతవార్త,అక్టోబర్ 14:

విద్యార్థి దశ నుంచే బాలికలు ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో జీవించడంతో పాటు తమ హక్కులపై అవగాహనా కలిగి ఉండాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి విద్యార్థినిలకు సూచించారు. మండల పరిధిలోని ఐలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.అక్టోబర్ 11న జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వలన నిర్వహించలేకపోయినట్లు విద్యార్థులకు తెలిపారు. చిన్నారుల రక్షణ,హక్కుల పరిరక్షణకు దేశంలో పలు చట్టాలు ఉన్నాయని గుర్తుచేశారు.బాలికలు జీవితంలో ముందుకు సాగేటప్పుడు సమాజం, కుటుంబం ఇచ్చే మార్గదర్శకత్వంతో పాటు చట్టపరమైన అవగాహన అవసరమని పేర్కొన్నారు. పోక్సో చట్టం చిన్నారులను లైంగిక దాడుల నుండి రక్షి ంచడానికి,చైల్డ్ లేబర్ ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం పిల్లలను బలవంతపు పనుల నుండి కాపాడటానికి,రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత విద్యను హక్కుగా కల్పించడానికి ఉందని వివరించారు.ఏ అన్యాయం జరిగినా భయపడకుండా,పోలీసులకు,తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.న్యాయవ్యవస్థ మీ పక్షాన నిలుస్తుందని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.ఈ సందర్భంగా మణుగూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు బిఎన్ఎస్ పాత ఐపిసి ద్వారా మహిళలకు,బాలికలకు జరిగిన అన్యాయంపై పోలీసులు చర్యలు తీసుకునే పలు సెక్షన్ లు, తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంసి కేసు తో ఎలా లబ్ధి పొందవచ్చు అనే అంశాలతో పాటు బాలికల హక్కులపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ సురేష్,మండల లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు చిర్ర రవి, సరస్వతి పోశం భాస్కర్ గద్దల సాంబశివరావు అశోక్ రమేష్ బాబు లోకేష్ చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్లను ఉపాధి హామీ పథకంలో అనుసంధానం చేయాలి

**- ఎంపీడీఓ సునీల్ కుమార్**

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 14:



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ ఉపాధి హామీ కార్డు వివరాలను ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని ఎంపీడీఓ సునీల్ కుమార్ సూచించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ ఈసీ వీరభద్ర స్వామి,హౌసింగ్ ఏఈ వినీతతో అయన సమీక్షా సమావేశం నిర్వహించారు.మండలంలో మొత్తం 663 ఇల్లులు పలు నిర్మాణ దశలో ఉన్నాయని అందరికి ఉపాధి హామీ కార్డులను అనుసంధానం చేయాలని,ఈ కెవైసీ తప్పనిసరిగా చేయాలనీ సూచించారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినవారు ఉపాధి హామీ కార్డు లేనట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పూర్తి వివరాలకు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## తహశీల్దార్ మణిధర్‌కు శుభాకాంక్షల వెల్లువ

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 14:



అశ్వాపురం మండలం తహశీల్దార్ మణిధర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.ప్రత్యక్షంగా కలిసి, చరవాణి లో,సోషల్ మీడియా వేదికగా ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మాల మహానాడు నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ సంసోన్, జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆయనను ఆత్మీయంగా కలుసుకున్నారు. తహసిల్దార్ కి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూఅశ్వాపురం మండలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ మణిధర్ కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని,ఆపత్కాల సమయంలో ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ వారిని ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తం చేస్తూ వారి మన్ననలు అందుకుంటున్నారని, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14 :** మణుగూరు పట్టణంలో మంగళవారం తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పర్షా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత కొమరం భీమ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో మట్ట వినోద్‌కుమార్, పర్షా విజయ్, సుతారి వెంకన్న, సోమేష్, రాంబాబు, కొమరం పాపారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హుస్సేన్, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, పూనెం సరోజ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి ఆర్థిక చేయుత

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

2001 – 2002 పదవ తరగతి బ్యాచ్ ముకుందాపురం హైస్కూల్ లో చదువుకున్న మా తోటి మిత్రుడు మాడే రాము ( రామారావు) గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా తోటి స్నేహితులమైన తాము రామారావుకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అందుబాటులో ఉన్న మిత్రులందరికీ ఆయనకు రూ 50 వేల రూపాయలను వైద్యశాలలో చికిత్స పొందుతున్న వైద్యశాల వద్దకు వెళ్లి నేరుగా అందజేసినట్లు తెలిపారు. నిజం పేట గ్రామానికి చెందిన రామారావు. ప్రస్తుతం మణుగూరులో ఉద్యోగం చేస్తూ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓమైగా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న టువంటి పదవ తరగతి



క్లాస్మేట్స్ అందరూ కలిసి తమ వంతు సహాయంగా 50 వేల రూపాయలను హాస్పిటల్లో రాము దంపతులకు అందజేయ్నడ జరిగిందన్నారు. మా పదవ తరగతి క్లాస్మేట్ అందరి తరపున హైదరాబాదులో ఆర్ వి చారి, తోకల రమేష్, ఒక వ్యాపారవేత్త ప్రదీప్ గార్ల సహాయంతో హాస్పిటల్ లో రామారావు కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు.

# దళారులకు చెక్..!

- రైతుల కోసం ప్రభుత్వం కొత్త నిబంధనలు
- స్లాట్ బుక్ చేసుకుంటే ప్రభుత్వం మద్దతు ధర
- మధ్యవర్తులు, దళారుల అక్రమాలకు అడ్డుకట్ట
- రైతులు వినియోగించుకుంటే ఎంతో ఉపయోగం

ఇల్లందు రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టపడి పండించుకున్న పంటను రైతుల వద్ద నుండి కొంతమంది దళారులు, మధ్యవర్తులు దోచుకుంటున్నారు. శ్రమ దోపిడీతో పాటు కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచుతున్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తూ రైతుల పంటలను దోపిడీ చేస్తున్నారు. కనీస మద్దతు ధర దక్కకుండా అడ్డుపడుతూ రైతులను మోసం చేస్తూ వ్యాపారం సాగిస్తూ దళారులు లాభాలను అర్జిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులు వినియోగించుకుంటే ఎంతో ఉపయో కరంగా ఉంటుంది. దళారులు, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్టపడుతుంది. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న కనిష్ట ధర అందుతుంది. ఇంతకాలం రైతుల శ్రమను దోచుకుని లావబడుతున్న దళారుల కబంధ హస్తాల నుండి బయట పడేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త నిబంధనలు రైతులకు అనుకూలిస్తాయి. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ఈ సంవత్సరం నూతన నిబంధనలు కఠినంగా అమలు చేయనుంది. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ను బుక్ చేసుకుంటే మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించడానికి అవకాశం ఉంది. దళారులు, మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా ఉండడంతో పాటు జన్నింగ్ మిల్లుల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండదు. రైతులకు ఈ యాప్ ఎంతో లాభకారికంగా మారుతుంది.

## - కపాస్ కిసాన్ స్లాట్ బుక్ తప్పనిసరి

పత్తి కొనుగోలులో రైతుల వద్ద నుండి దళారులు, మధ్యవర్తులు దోపిడీ చేయకుండా ఉండేందుకు సీసీఐ చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ ను బుక్ చేసుకుని నేరుగా తమ పంటలను ప్రభుత్వం మద్దతు ధరలకే విక్రయించుకునేందుకు అవకాశం ఉంది. అధికారులు అంచనా వేసిన దిగుబడి మేరకు మాత్రమే పత్తిని కొనుగోలు చేసుకునేందుకు ఆస్కారం ఉంటుంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర కూడా కల్పించకుండా దోచుకుంటున్న దళారుల వ్యాపారానికి దెబ్బ పడుతుంది. కేంద్ర ప్రభుత్వం కంపాస్ కిసాన్ యాప్ను గత సంవత్సరం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయిలోకి అమలులోకి రాలేదు. వస్తా ఏడాది ఈ యాప్ ను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి వినియోగించుకునేలా అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. పత్తి విక్రయించులనుకునే రైతులు సాగుకు సంబంధించిన వివరాలను నమోదు చేసి, స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. మొదటగా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. రైతు పేరు, లింగము, పుట్టిన తేదీ, కులం, చిరునామా, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేయాలి. సొంత భూమి, కౌలుదారు భూమి అనేది తెలియజేయాలి. పంట వివరాలను నమోదు చేయాలి. పట్టాదారు పాసు పుస్తకం నెంబర్ తో పాటు సర్వేనెంబర్, భూమి విస్తీర్ణం, ప్రతి సాగు విస్తీర్ణం, పంట రకాలు, రైతు ఫోటోతో అప్లోడ్ చేయాలి. 2025 26 సంవత్సరంలో పత్తి పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించింది. పింజారకము (బీ బీ)మోడ్ క్వింటాకు రూ.8110లు, పింజారకము (బీ బీ ఎస్ పీ ఎల్) క్వింటాకు రూ.8060లు, పింజారకము (ఎం ఈ సీ హెచ్) క్వింటాకు రూ.8010 లుగా ప్రభుత్వం నిర్ణయించింది.

## - వ్యవసాయ శాఖ ద్వారా పత్తి పంట నమోదు చేసుకోవాలి

## - ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా రాంబాబు..



వ్యవసాయ శాఖ ద్వారా పత్తి పంటను రైతులు నమోదు చేసుకుంటే ప్రభుత్వం కనీస మద్దతు ధర పొందేందుకు అవకాశం ఉంది. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ కోసం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయాలి. ఓటిపి కోసం ఆధార్ లింక్ ఉన్న మొబైల్ వాడాలి. బయోమెట్రిక్, కనుపాప, ఓటిపి పద్ధతుల ద్వారా ఆధార్ ను ధ్రువీకరిస్తారు. నేరుగా నగదు చెల్లింపుల కోసం మీ బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఆధార్ తో లింక్ అయి ఉండాలి. పంట తేమశాతం 812గా అయి ఉండాలి. ప్రభుత్వం ప్రకటించిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995779కు కాల్ చేస్తే సీసీఐ సెంటర్లలో కొనుగోలు కేంద్రాల వివరాలు, వేచి ఉండే సమయం, పత్తి అమ్మకం, అమ్మకాల వివరాలు చెల్లింపు స్థితి వంటి అంశాలను తెలుసుకోవచ్చు. సిసిఐ కు నేరుగా పత్తిని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను నేరుగా పొందవచ్చు. గత సంవత్సరం రూ.464.69 కోట్లకు గాను రూ.512.23 కోట్లతో 100 అభివృద్ధిని సాధించాం. ప్రస్తుత సంవత్సరం రూ 516.63 కోట్లకు గాను రూ 131.60 కోట్లు సాధించాం. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ఈ రెండేళ్లలో చాలా అభివృద్ధి జరిగింది. సుమారుగా 71 మంది వ్యాపారులు లైసెన్స్ తీసుకున్నారు. 20232024లో 1150 మంది రైతులు 32,725.10 క్వింటాలను వ్యవసాయ మార్కెట్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందారు. 202425లో 1696 మంది రైతులు 43,293.45 క్వింటాలను విక్రయించారు. గత సంవత్సరం కంటే ఈ ఎడాది రైతులు చాలామంది ప్రభుత్వం మద్దతు ధరను పొందారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ధరనీయమైన అభివృద్ధిని సాధించింది. ఇల్లందు మండలంలో ఉన్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కోసం కంపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాల్సిందిగా అవగాహన కల్పిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. రైతులు యాప్ను వినిగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

# మారుమూల ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలు

## - డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిఎస్ఎన్ఎల్ డి భాస్కరరావు

**చంద్రుగొండ,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఇండియన్ టెలికం సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిఎస్ఎన్ఎల్ డి భాస్కర్ రావు తెలియజేశారు. మంగళవారం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామాన్ని ఆయనతోపాటు డైరెక్టర్ అరవింద్ కుమార్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ గ్రామీణ అధికారి జి గణేష్ లు సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నటువంటి విషయాలను క్షణాల్లో తెలుసుకోవచ్చని తెలిపారు. నేడు భారతీయ టెలికాం సర్వీస్ అయిన బిఎస్ఎన్ఎల్ ద్వారా ప్రతి మారుమూల గ్రామానికి సైతం ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఫోర్ జి సేవలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఏ ఇతర ప్రైవేట్ నెట్వర్కులకన్నా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అతి తక్కువ ధరకే లభిస్తూ దేశవ్యాప్తంగా ఒకరికొకరు అనుసంధానం చేసుకునే విధంగా సమాచారం అందిస్తున్న ఏకైక నెట్వర్క్ అని ఆయన తెలియజేశారు. అనంతరం మద్దుకూరు గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల వైద్యశాలలను సందర్శించి స్థానిక స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామపంచాయతీ టేకులపల్లి మండలం పెగలపాడు గ్రామపంచాయతీ అని శెట్టిపల్లి గ్రామపంచాయతీలను ఎంపిక చేసి ఆ గ్రామాలను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తొలుత భద్రాది కొత్తగూడెం జిల్లా బిఎస్ఎన్ఎల్ ఏజీఎం సుభాష్ శివరాంజి సక్రులు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీజీఎం వి రాజశేఖర్ బాబు ఏజీఎం కే శ్రీనివాస్ ఎస్డిఈ సక్రు ఎస్బిఐ బాలాజీ జే టి ఓ సైదులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి పరిరక్షణకై పోరాడుదాం: ఐఎఫ్టియు

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



సింగరేణి పరిరక్షణకై కార్మికులు,ప్రజలు ఐక్యంగా పోరాడాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధానకార్యదర్శి జె. సీతారామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణికి పుట్టిల్లు బొగ్గుట్టను మూసివేసేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బొగ్గుట్టను కాపాడుకునేందుకు ప్రజలు,కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు అన్నం వండి పెట్టే డైలీవేజ్ హాస్టల్ వర్కర్లకు వేతనాలు పెంచకుండా,జీతాలు చెల్లించకుండా ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తుందని విమర్శించారు. వీరు చేస్తున్న సమ్మె నెలరోజులు దాటిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తూ మూడు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై అక్టోబర్ 15న హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు ఐఎఫ్టియు నిర్వహించే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఎం డి.రాసుద్దిన్,కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ నాయకులు కొప్పుల శ్రీనివాస్,బి. వెంకటమ్మ,ఆదెర్ల అంజయ్య,యాసారపు వెంకన్న, పందిర్లపల్లి వీరన్న,డి.మోహన్ రావు, మంకెన వెంకటేశ్వర్లు, యనగంటి రమేష్,గడ్డం నాగేష్,రామిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వృత్తి శిక్షణ కోర్సుల దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా అద్వర్యం లో జే.కే.ఓ.సి. విస్తరణ ప్రభావిత ప్రాంతాలు విజయలక్షి ్మ నగర్, భుపేష్ నగర్, తిలక్ నగర్, పుసపల్లి, రొంపేడ్, స్టట్ ఫిట్ బస్తి, గ్రామ ప్రజలకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిర కార్యక్రమాలు ఏర్పాటు చేయనట్లు ఏరియా జిఎం వి కృష్ణయ్య తెలిపారు ఈ సందర్భంగా మంగవారం ఆయన మాట్లాడుతూ, ఆసక్తి గల నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సులు ఉచిత వృత్తి శిక్షణ తరగతులను అక్టోబర్ నెలలో ప్రారంబించడం జరుగుతుంది అని తెలిపినారు. ఆసక్తి గల నిరుద్యోగ్య మహిళలు తేది.16.10.2025 లోపు జి.యం.కార్యాలయంలోని సేవా సమితి నందు దరఖాస్తులు చేసుకోవాలన్నారు .నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాది అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోని తమ తమ వృత్తులలో నైపుణ్యత అందుపరుచుకొని స్వయం

# దొంగలు దూరిన సంఘం పాపం పండింది

**"పేట సొసైటీ" బండారం బయటపడింది**

**"మానేపల్లి" దోపిడీ లక్షల్లో ఉన్నదంటూ నివేదికలు**

**అంతులేని అవినీతి భాగోతం విచారణకు చిక్కింది**

**ఇదంతా పాలకమండలి చేతగాని తనమన్న నివేదిక**

**ప్రసిడెంట్‌తో సహా పాలకమండలి అంతా బాధ్యత వహించాలి**

**ఈమేరకు సమన్లు జారీ**

**సహకార సంఘాన్నే రద్దుచేసే స్థాయిలో అక్రమాలు**

**రోజుకో వ్యవహారం వెలుగు చూస్తున్నది**

*అశ్వారావుపేట/ప్రభాతవార్త*

అశ్వారావుపేట సహకార సంఘ అవినీతి అక్రమాలపై ఓ విచారణా నివేదిక సిద్ధమైంది. రూ.లక్షలు కాజేశారంటూ అందులో సమగ్ర వివరాలను స్వయానా విచారణాధికారే పొందుపరచడం గమనార్హం. దోపిడీని అడ్డుకోలేని పాలకమండలి చేతగాని తనాన్నీ ఇందులో ప్రత్యేకంగా ఎత్తి చూపుతూ..,తెలంగాణా సహకార చట్టం సెక్షన్ 55 సబ్‌సెక్షన్(2) ద్వారా 10.10.2025 తేదీపై ప్రసిడెంట్‌తో సహా ఇదే పాలకమండలి సభ్యులందరికీ ఆ అధికారి "సమన్" జారీ చేశారు. ఈనెల 18 వ తేదీన విచారణకు హాజరై ఈ కింది అక్రమాలు, అవినీతికి సంబంధించి సంజాయిషీ ఇవ్వాలని అందులో ఆదేశించారు.

**అవేమిటో పరిశీలిద్దాం.**

**ధృవపడిన మానేపల్లి అవినీతి**

సస్పెన్షన్‌కు గురయిన కార్యదర్శి మానేపల్లి విజయబాబు అవినీతి అక్రమాలను ఈ సమన్లో వివరంగా పేర్కొన్నారు. ఇంతకుమునుపే చెప్పుకున్నట్లు స్థానిక వ్యవసాయ కళాశాల నుంచి, రూ.4,76,996(ఇందులోనుంచి రూ.21331 తీసేయాలి), వైఎస్ఆర్ హార్టికల్చర్ నుంచి రూ.83600, అలానే కోకోనట్ గ్రోయర్స్ నుంచి రూ.86184, మొత్తం కలిపితే రూ.6,25,449 లు సొసైటీ అక్కౌంట్‌కి దక్కాల్సి ఉండగా మొత్తం దారిమళ్ళినట్లు గుర్తించి, నివేదికలో నమోదు చేశారు. ఈ లావాదేవీ ఎరువుల విక్రయానికి సంబంధించింది. అలానే 23.09.2024 తేదీనాటి రూ.1,45,000 ల ఫర్టిలైజర్ సేల్స్ డబ్బు ఏమయిందో తెలియట్లేదని, ఇది అసలు రికార్డుల్లోకే రాలేదని స్పష్టం చేశారు. అన్నింటికన్నా దారుణమేమంటే బినామీ రైతుల పేరుతో యూరియా, సూపర్, పొటాష్ విక్రయాలు చేసినట్లు రికార్డుల్లో చూపించి ఆడబ్బు దుర్వినియోగపరచినట్లు నివేదించారు. 21.01.2019 తేదీనాడు.,అడగల అరుణ, దూపకుంట్ల హిమగిరి, గుడిమళ్ళ సందీప్‌కుమార్ లను రైతులుగా సేల్‌రిజిస్టర్లో చూపించి రూ.2,29,444 ల డబ్బుని ఇతర సంస్థల పేర్లతో దారి మళ్ళించినందుకు వడ్డీతో సహా రికవరీ చేయాల్సి ఉంటుందని అందులో చెప్పారు. దీన్తోబాటు దాన్యం వ్యాపారమనీ, మరేదో అనీ...,2021 నుంచి 2024 సంవత్సరాల మధ్య కాలంలో రూ.459577 ల అనుమానాస్పద కల్పిత ఖర్చు (ఇన్‌కర్డ్ ఫిక్టియస్) ని మానేపల్లి విజయబాబు రికార్డుల్లో చూపించినట్లు నివేదించారు. అలానే గన్నిబ్యాగ్స్ షార్టేజ్ రావడంతో సివిల్‌సప్లయిస్ వారు సొసైటీ సొమ్మునుంచి రూ.1,29,357 లను కత్తిరించేశారని, ఈ నిర్వాకం కూడా విజయబాబుదేనని వివరించారు. ఇతని అక్రమం ఇంతటితో ఆగలేదని, దమ్మపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీనుంచి 60 టార్పాలిన్స్, 8 ప్యాడీ క్లీనర్స్, 10 మాయిశ్చర్ మీటర్స్, 6 వేయింగ్ మిషన్స్, 3 హస్క్ రిమూవర్స్, 3 క్యాలీపర్స్ ని.,అశ్వారావుపేట, ఊట్లపల్లి దాన్యం సేకరణ కేంద్రాల అవసరాలకోసమని తెచ్చి ఇరిగి ఇవ్వకపోవడంతో, అగ్రికల్చర్ మార్కెటింగ్ దమ్మపేట వారు లేఖ ఇచ్చారని, ఇప్పటికైనా వస్తువులు తిరిగి ఇవ్వకుంటే.,ఖరీదు కడతామని హెచ్చరించినట్లుగా కూడా ఈ సమన్‌కు సంబంధించిన ఉత్తర్వుల్లో విచారణాధికారి పొందుపరిచారు. సెక్షన్ 31ఎ ఆఫ్ టిసిఎస్ ఏక్ట్ ప్రకారం ఈ మానేపల్లి విజయబాబు చేసింది చాలా పెద్ద ఆర్ధిక నేరమని, దీన్ని పర్యవేక్షించలేని, అదుపుచేయలేని సొసైటీ పాలకమండలి యావత్తూ (ప్రసిడెంట్‌తో పాటు) ఇందుకు మానేపల్లితో సరిసమానమైన బాధ్యత వహించాలని, అందువల్ల ఈనెల 18 వ తేదీన జరుగబోయే విచారణకు అందరూ హాజపై ఈ అక్రమాలు అవినీతికి సంబంధించి సంజాయిషీ ఇచ్చుకోవాలని ఆ సమన్లో ఆదేశించారు.




## పార్కెలగండిలో విద్యుత్‌శాఖ పొలంబాట

*దమ్మపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

విద్యుత్ శాఖ ఆద్వర్యంలో మండలంలోని పార్కలగండి గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిఇ నందయ్య మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ అందరూ కెపాసిటర్లు బిగించుకోవాలని, ఆటో స్టాటర్ల వినియోగం తగ్గించాలని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ వెంకటరత్నం, ఎఇ సాయికిరణ్, వెంకటేశ్వర్లు, పైడి వెంకటేశ్వర్లు, కోయ్యల అచ్యుతరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకే కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత..!

**జిల్లా అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకర పాలేరు**

**నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన**

**ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు**

*కూసుమంచి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త) :*

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం మంగళవారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ..జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన



నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగుతున్నాయి.కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మరో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జినీ, పీసీసీ అబ్జర్వర్లు పాల్గొని నాయకులతో సమీక్ష జరిపారు. అభిప్రాయ సేకరణ అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ...డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ సమావేశాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ కాలనీని సందర్శించిన మున్సిపల్ కమీషనర్

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

పట్టణంలోని మోడల్ కాలనీలో అశ్వారావుపేట మున్సిపల్ కమీషనర్ నాగరాజు పర్యటించి సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. మోడల్ కాలనీలో నీటి సమస్యతో పాటు పరిసరాల అవగాహన శుభ్ర!!తపరిశుభ్రతకు సంబంధించి వీధ్కిలెట్లు సమస్యను పూర్తి చేస్తాం అని అన్నారు. 2డెలీ వచ్చే చెత్త బండిలో తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలని అంటూ ఖాళీ స్థలాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. మోడల్ కాలనీలో గల పల్లె దవాఖానాతో పాటు అంగన్‌వాడీ స్కూల్ ను సందర్శించి పలు సూచనలు ఇచ్చారు. చుట్టు ప్రాంగణంలో వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. అంగన్వాడి స్కూల్లో పిల్లలకు పోషక ఆహారంతో పాటు (మునగాకు) ముఖ్యంగా వాడాలని, దానితోపాటు ఆకుకూరలు కచ్చితంగా మెనూలో ఉండాలని, గర్భిణీలకు చిన్న పిల్లలకు మంచి మంచి కార్యక్రమాలతో పాటు ఆరోగ్య సలహాలు ఇవ్వాలి అని అన్నారు. మోడల్ కాలనీ కి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిండా హరిబాబు, తగరం ముత్తయ్య, నార్లపాటి కాంతారావు, నార్లపాటి దివాకర్‌లతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.



## భవ్యశ్రీని అభినందించిన ఫొటో గ్రాఫర్స్ యూనియన్

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపిక కాబడిన అశ్వారావుపేట పట్టణానికి చెందిన కేశిబోయిన భవ్యశ్రీ లక్ష్మి ని స్థానిక ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. భవ్యశ్రీ లక్ష్మి ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం విద్యార్థినికి ఇంటికి వెళ్ళి అభినందించి మొక్కను బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షులు రంజన్, కార్యదర్శి పవన్, సీనయర్ ఫొటో గ్రాఫర్ వార రాము, షేక్ షఫీ, తడికమళ్ళ అభి, కేశిబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## టపాసుల దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు సమర్పించాలి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

దీపావళి పర్వదినం పురస్కరించుకొని అశ్వారావుపేట పురపాల సంఘం పరిధిలోని ఇరిగేషన్ గ్రౌండ్‌లో బాణసంచా దుకాణాలు నిర్వహించుటకు గాను నేటి నుండి దరఖాస్తులు సమర్పించాలని మున్సిపల్ కమీషనర్ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. దుకాణాల కోసం 15,16,17 తేదీలలో దరఖాస్తులను ఇంటి పన్ను జిరాక్స్, నల్లా పన్ను రశీదు, ఆధార్, పాన్ కార్డు జిరాక్స్, సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్, షాప్ ట్రేడ్ 2లెసెన్స్ సర్టిఫికెట్,



రెండు ఫొటోలుతో సమర్పించాలని అదే విధంగా ఇతర నిబంధనలు పాటిస్తూ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రేకుల షెడ్డు ఉన్న షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చుటకు నిర్ణయించడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

# మానసిక ఒత్తిడి వల్లే..అనారోగ్య సమస్యలు



ఏన్కూరు,అక్టోబరు 14, ప్రభాతవార్త :అనారోగ్య సమస్యలన్నిటికీ మూలం మానసిక ఒత్తిడి కారణమని ఏన్కూరు ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు ప్రభాత వార్తతో ముచ్చటించారు.వివరాలు ఇలా ఉన్నాయి.ప్రభాత వార్త : మానసిక ఒత్తిడి ఎందువల్ల వస్తుంది?డాక్టర్: పని భారం..వ్యక్తిగత సమస్యలు.. ఆరోగ్య సమస్యలు లేదా ఆకస్మిక మార్పు లు వంటి పరిస్థితుల నుండి మన మనస్సు లేదా శరీరం ఒత్తిడిని అనుభవించిన ప్పుడు ఒత్తిడి ఏర్పడుతుంది.ఇది సవాళ్లకు శరీరం యొక్క సహజ ప్రతిచర్య.ప్రభాతవార్త : ఒత్తిడి వస్తే ఏం చేయాలి?డాక్టర్ : లోతైన శ్వాసలు తీసుకోండి. లేదా విశ్రాంతి పద్ధతులను ప్రయత్నించండి..న డకకు వెళ్ళండి.. లేదా తేలికపాటి వ్యాయామం చేయండి.. మీ భావాలను స్నేహితు డు..లేదా కుటుంబ సభ్యులతో పంచుకోండి..సంగీతం వినండి..చదవండి లేదా మీ రు ఆనందించేది ఏదైనా చేయండి.ప్రభాత వార్త : మానసిక ఒత్తిడి వల్ల వచ్చే సమస్యలు ఏమిటి?డాక్టర్ : దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల ఇవి సంభవించవచ్చు.తలనొప్పి..అధిక రక్తపోటు..ఆ మ్లత్వం..నిద్రలేమి..జ్ఞాపక శక్తి సమస్యలు..చిరాకు..ఆందోళన..నిరాశ..గుండె జబ్బు లు..మధుమేహం..స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది.ప్రభాత వార్త : స్ట్రెస్ కు ఒన్లీ టాబ్లెట్లే వాడాలా! జీవనశైలిలో మార్పు చేసుకోవాలా!డాక్టర్ : కొన్ని సందర్భాలలో మాత్రలు సహాయపడవచ్చు.కానీ అవి మాత్రమే పరి ష్కారం కాదు.ఆరోగ్యకరమైన అలవాట్లు మంచి నిద్ర..వ్యాయామం..యోగా..ధ్యా నం..సానుకూల ఆలోచనల ద్వారా ఒత్తిడి ని బాగా నివారించవచ్చు. అవసరమైన ప్పుడు వైద్యుల మార్గదర్శకత్వం లో మాత్రమే మందులు వాడాలి.ప్రభాతవార్త : స్ట్రెస్ నివారణకు ఆహారం ఏం తీసుకోవాలి ?డాక్టర్ : తాజా పండ్లు..కూరగాయలు( అరటి పండ్లు,నారింజ,ఆకుకూరలు ),గింజ లు( బాదం, వాల్ నట్ లు,గుమ్మడికాయ గింజలు),తృణధాన్యాలు ఓట్స్, బ్రౌన్ రై స్), పాలు..పెరుగు..మజ్జిగ.. లేదా అవిసె గింజల వంటివి ఓ మేగా3 అధికంగా ఉం టే ఆహారాలు..తగినంత నీరు తాగండి.ఎక్కువ కేఫిన్..ఆల్కహాలు..జింక్ ఫుడ్ ను నివారించండి.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత అందించాలి



ఏన్కూరు, అక్టోబర్ 14, ప్రభాత వార్త :ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూత అందించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు.మార్పు స్వచ్ఛంధ సం స్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల రజితగుడిమెట్ల మోహన్ రావు దంపతుల పెద్ద కుమా రుడు గుడిమెట్ల వెంకట రామన్ జన్మదినాన్ని మండల పరిధిలోని జన్నారం గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. జన్నారం ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్..నోట్ బుక్స్..పెన్నులు.. పండ్లు.. బిస్కెట్లు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని ఆయన అన్నారు.ప్రభుత్వం ఉపాధ్యాయ పో స్టులను వెంటనే భర్తీ చేయాలని.. ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, వసతులు ప్రభుత్వాలు కల్పించాలని ఆయన కోరారు.చదువును కొనుక్కోలేని నిరు పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని.. పేద విద్యార్థుల చదువు కు చేయూత అందించాలని..బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు నిలయా లైన ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేయాలని ఆయన కోరారు.ఈకా ర్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తూము సుధాకర్,జ న్నారం మాజీ ఉప సర్పంచ్ అడపా రామారావు,గార్లఒడ్డు సొసైటీ ఉపాధ్యక్షులు రే గళ్ల తిరుమలరావు,రైతు సంఘం మండల నాయకులు నేలపట్ల బాబు,పుచ్చకాయ ల వెంకన్న,సంపసాని వెంకటేశ్వర్లు,జన్నారం ఎంపిపిఎస్ ప్రధాన ఉపాధ్యా యులు సాధం దివ్య,ఉపాధ్యాయులు కుదురుపాక నాగమణి, అంగన్వాడీ టీచర్ సరస్వతి, మార్పు స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల వెంకట రమణ, గుడిమెట్ల తిరు పతయ్య,గుడిమెట్ల రజిత,గుడిమెట్ల మోహన్ రావు,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

# త్వరితగతిన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

### విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



కారేపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త

జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రెండు కోట్ల 96 లక్షల వ్యయంతో చిన్న మధ్య తరహా మరమ్మత్తు పనులను చేపడుతున్నామని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి కే రవిబాబు అన్నారు.మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న మరమ్మత్తు పనులను సోమవారం పరిశీలించారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఫిజిక్స్ ఇతర పోటీ పరీక్షలకు నిర్వహిస్తున్న ఆన్లైన్ తరగతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగాపోటీ పరీక్షలకు సంబంధించిన ఆన్లైన్ తరగతుల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. యు డైస్ , అప్పార్ లను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఎస్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నైజ్డ్ సైన్) ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం గతం కంటే పెరిగిందన్నారు. అదేవిధంగా హెచ్ఐఆర్ఎంఎస్, సీసీ కెమెరాలను అమర్చడం ద్వారా కళాశాల సిబ్బంది విధి నిర్వహణ పనితీరును రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంచాలకులు కంట్రోల్ రూమ్ లో పర్యవేక్షి ంచడంజరుగుతుందన్నారు.. విద్యార్థుల హాజరు శాతం ను పెంచాలని దానితో పాటు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు కూడా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ్ కుమారి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ కొండపల్లి శేషు ప్రసాద్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రవీందర్ యాదవ్ ను సత్కరించిన మల్లిబాబు యాదవ్,



కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాత వార్త: అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మంగళవా రం హైదరాబాద్ లోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ వద్ద మర్యాదపూర్వకంగా కలి సారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు శాలువాతో సత్కరించారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగి, రాజ్యాలేలిన యాదవ కులం నేడు ఎవరికి వారే యమునా తీరిగా ఉండటం వలన, ఐక్యత లోపించడం వలన యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపో తున్నామని తెలిపారు. తెలంగాణలో బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి రాజకీయం గా ప్రాధాన్యత లేకుండా పోయిందని,ఇంకా అలాంటి అవకాశవాద రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకుండా రాబో యే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు పార్టీలు,వర్గాల కు అతీతంగా యాదవులను గెలిపించుకోవాల్సి న అవసరం ఉందని,దానికి గాను ఈనెల 17న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామి నేషన్ కు హైదరాబాద్ లో దాదాపు రెండు లక్షల మంది పాల్గొంటున్నారని,అట్టి కార్య క్రమానికి ఖమ్మం జిల్లా నుండి భారీ ఎత్తున యాదవులు తరలిరావాలని కోరారు. ఎన్నికల అనంతరం ఎంతో చైతన్యము గల ఖమ్మం జిల్లాకు తప్పకుండా వస్తానని నవీన్ యాదవ్,చింతల రవీందర్ యాదవ్ తెలిపారని మల్లి బాబు యాదవ్ తెలిపా రు.ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు,మొరిమేకల కోటయ్య,రాజు యాదవ్, తుప్పాతి రవి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇదెక్కడి న్యాయం ఇచ్చిన వేతనమే ఇవ్వండి

### ఆశ్రమ స్కూల్ ముందు డైలీ వేజ్ వర్కర్ల ధర్నా



కారేపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త.

రోజువారి వేతనాలు గతంలో చెల్లించిన విధంగానే ఇవ్వండని మేము అడుగుతున్నాం అయితే ఉన్న వేతనాల్లో కోత విధించడం ఇదెక్కడి న్యాయమని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేస్ వర్కర్లు ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నిస్తున్నారు. కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న మా గోడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీ వేజ్, కాంటినెంట్ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో మండలంలోని మేకల తండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. మండలంలోని వివిధ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లంతా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు. ప్రభుత్వం సమస్యను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... డైలీ వేజ్ వర్కర్లంతా 34 రోజులుగా సమ్మె చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్కర్లకు వేతనాలు పెంచాల్సింది పోయి ఉన్న వేతనాల్లో కోతలు విధించడం అన్యాయమని అన్నారు. గతంలో ఇచ్చిన విధంగా రోజువారి వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. రోజువారి వేతనం తగ్గించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. డైలీ వైస్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

## దడ పుట్టిస్తున్న బైక్ సైలెన్సర్లు మోత..!

### రోడ్లపైనే అధిక శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న యువత...!

వైరా రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:



ప్రస్తుతం యువత మాడిఫై ద్విచక్ర వాహనాలపై ఆసక్తి చూపుతూ వారికి కావాల్సి న రీతిలో ద్విచక్ర వాహనాన్ని తయారుచేసుకొని అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చుకొని పట్టణ వీధుల్లో పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ అధిక స్పీడుతో ఇష్టానుసారంగా తిరుగుతున్నారు. దీంతో రోడ్డుపైన నడిచేవారు, వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు, వాహనాలపై వెళ్లేవారు ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా భయాందోళనకు గురై ఒక్క రెండు నిమిషాలు ఏమి అర్థం కాని పరిస్థితిలో నిలిచిపోతున్నారు. అట్టి సైలెన్సర్లు 1500 నుంచి 10000 వరకు ఆన్లైన్లో బుక్ చేసుకుంటున్నారు. ఈ సైలెన్సర్లను మెకానికల్ ద్వారా వారికిష్టం వచ్చిన సైలెన్సర్లు బిగించుకొని పెద్దపెద్ద శబ్దాలు వచ్చేటట్టు బైకును రేజ్ చేస్తూ గ్రామాలలో పట్టణ వీధుల్లో తిరుగుతున్నారు. బుల్లెట్, ఆర్ఎక్స్ 100, యమహా ఆర్ వన్ ఫైవ్ లాంటి వాహనాలకు ఈ సైలెన్సర్లు అమర్చి బాంబు పేలిన శబ్దం వచ్చేలా రన్నింగ్ లో ఉన్నప్పుడు ఒక్కసారిగా ఇలాంటి శబ్దం వేస్తే ఎంతటి వారైనా ఉలిక్కి పడాల్సిందే దీనివల్ల గుండె జబ్బు ఉన్నవారు గుండె ఆగిపోవాల్సిందే.మోటారు వాహనానికి కంపెనీ ఇచ్చిన భాగాలను మారిస్తే వారిపై ఎంవీఐ యాక్ట్ 1988 సెక్షన్ 191 ప్రకారం కేసు నమోదు చేస్తారు.కొంత మంది నిబంధనలను ఉల్లంఘించి కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లు తీసేసి వేరే వాటిని బిగిస్తున్నారు.ఈ సైలెన్సర్ ల మూతపై అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## సీసీఐ కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలి

**- వ్యవసాయ ప్రణాళికే లేదు.. రైతును రాజు ఎలా చేస్తారు..?**

**- బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో బిజెపి అడ్డు..**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు**




పెనుబల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: సీసీఐ కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమొదల కృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చలమాల పాల్గొని మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న పత్తి వరి పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని, రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ ప్రణాళిక లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని, అధిక వర్షాలు వరదలకు దెబ్బతింటున్న పంటలకు పరిహారం, పంట బీమా పథకం కూడా అమలు కావటం లేదని, రైతులకు ప్రణాళిక లేకుండా రైతుని ఎలా రాజుగా చేస్తారని ఆయన అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని, మోడీ ప్రభుత్వం విదేశీ పత్తిపై దిగుమతి సుంకాలను ఎత్తివేయడంతో, విదేశీ పత్తి మోజులో స్వదేశీ రైతులు పత్తిని కొనుగోలు చేయటం లేదని, తక్షణమే పాలకులు పత్తి కొనుగోలు కేంద్రాలను సిసిఐని ప్రారంభించాలని ఆయన అన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి జీవో నెంబర్ 9 ని అమలు చేసే పద్ధతుల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిన్న వెంకన్న, కండే సత్యం, ప్రసాద్, రవీంద్ర, నాగేశ్వరరావు, గోపులు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఎం. బంజర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌కు ఉత్కృష్ట సేవా పథకం

పెనుబల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని వి.ఎం. బంజర్ పోలీస్ స్టేషన్ కి చెందిన కానిస్టేబుల్ బి. వెంకటేశ్వరరావు 2023 సంవత్సరం రిసెప్షన్ డ్యూటీ లో ఉత్తమ ప్రతిభ కు గాను తెలంగాణ రాష్ట్రం ద్వారా భారత ప్రభుత్వంచే ఉత్కృష్ట సేవా పథకంను ఖమ్మం కమీషనర్ ఆఫ్ పోలీస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు కానిస్టేబుల్ కు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.



# సత్తుపల్లిలో నకిలీ ఎరువులు విత్తనాలుకలకలం..

**- అదృశ్యమైన లారీ..**

**- లారీలో వర్మి కంపోస్ట్ అంటున్న అధికారులు..**

సత్తుపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రమైన సత్తుపల్లిలో మంగళవారం సాయంత్రం ఓ లారీ తో వచ్చి నకిలీ విత్తనాలు ఎరువులు అమ్ముతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. పట్టణంలోని కాకర్లపల్లి వైపు వెళ్లే దారిలో తాడేపల్లిగూడెం నుంచి ఒ లారీలో అనుమతులు లేకుండా నకిలీ ఎరువులు విత్తనాలు అమ్ముతున్నారని కొందరు రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వ్యవసాయ సీజన్ కావడంతో కొందరు వ్యాపారులు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నకిలీలను కూడా అసలుగా చెప్పి రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నాలు చేయటం చూస్తూనే ఉన్నాం. దాన్లో భాగంగానే మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ లోని తాడేపల్లిగూడెం నుండి అనుమతులు లేకుండా నకిలీ విత్తనాలు ఎరువులు లోడు లారీ తో వచ్చి రైతులకు అంట కడుతున్నారని ప్రచారం జరిగింది. నకిలీ ఎరువులు విత్తనాలు అనుమతులు లేకుండాఅక్రమాలకు పాల్పడుతున్నారని సమాచారం రావడంతో వ్యవసాయ శాఖ ఏడిఏ, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన నకిలీ ఎరువులు విత్తనాల లారీని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యంలోని లారీ వెళ్లిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. అనుమతులు ఉన్న సరుకు అయితే లారీ మధ్య నుంచి అదృశ్యం అవ్వాల్సిన అవసరం ఏముందని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- ఏడిఏ ,ఏవో, వివరణ..**

సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్లో ఓ లారీలో తీసుకొచ్చి నకిలీ ఎరువులు విత్తనాలు అమ్ముతున్నారని రైతుల నుండి వచ్చిన ఆరోపణలపై ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఏవో శ్రీనివాసరావులను ప్రభాతవార్త వారి దృష్టికి తీసుకెళ్లగా అలాంటిదేమీ లేదని అట్టి లారీని తాము పరిశీలించామని అందులో ఉన్నదే ఎరువులు విత్తనాలు కాదని కేవలం వర్మి కంపోస్ట్ మాత్రమేఅనివాటికిఅనుమతులు ఉన్నాయని దానికి జవాబు ఇచ్చారు. తాడేపల్లిగూడెం నుండి లారీలో అనుమతులతో వచ్చిన ఈ వర్మి కంపోస్టు దమ్మపేట, చింతలపూడి, ప్రాంతాలకు చెందిన రైతులు కోసం సప్లై చేయడానికి వచ్చిందని ఉదయం నుండి రైతులకు సప్లై చేస్తున్నారని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు.

**- సమగ్ర విచారణ చేయాలి చైర్మన్..**

సత్తుపల్లి పట్టణంలోని కాకర్ల పల్లి రోడ్లో లారీలో అనుమతులు లేకుండా వచ్చిన నకిలీ ఎరువులు విత్తనాలు అమ్ముతున్నారని రైతుల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు తాను అటుగా వెళ్లి పరిశీలించానని ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు మంగళవారం ప్రభాతవార్తకు చెప్పారు.వచ్చిన ఎరువులు, విత్తనాలు నకిలీవా, ఒరిజినలా, వాటికి అనుమతులు ఉన్నాయా లేదా, చూసిన కొద్దిసేపటికే లారీ అదృశ్యం అవటం వెనుక ఎవరు హస్తం ఉంది, పోలీస్ స్టేషన్ కి వెళ్లాల్సిన లారీ మధ్యలో ఎలా మాయమైంది అనేది జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నిగ్గు తేల్చాలని చైర్మన్ ఆనంద్ బాబు ఉన్నతాధికారు లను కోరుతున్నారు.

## ఇంగలపూడి వెంకటరమణ మరణం భాధాకరం

**- సిపిఐ జిల్లా నేత చంద్ర నరేంద్ర కుమార్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 14 : మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇంగలపూడి శ్రీనివాసరావు సతీమణి వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతిక గాయాన్ని మంగళవారం సిపిఐ నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి, పార్టీ జెండాకప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆమె మరణం కుటుంబానికి మాత్రమే కాదు, మండల వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, లకావత్ రెడ్డి, పడమటి నర్సాపురం శాఖ కార్యదర్శి సీలంనేని వెంకటేశ్వరరావు, తెల్లబోయిన విశ్వనాథ్, గుగులోతు కీర్యా, గుగులోతు వెంకటేశ్వర్లు, పుల్లూరి ముత్తిలింగం, పోసాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం పై సమీక్ష

కల్లూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో మంగళవారం ఐకెపి, సొసైటీ లు, డీసీఎంఎస్ ,మెప్మా, వారి ఆధ్వర్యంలో 35 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సమీక్ష సమావేశం జరిగింది .ఈ సందర్భంగా తహసిల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు దగ్గరలో అనుకూలంగా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ధర ప్రకారం రైతులు కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని దళారుల పాలు కావద్దని ఆయన పేర్కొన్నారు. 15వ తేదీ బుధవారం ఆయా గ్రామాలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నేరుగా కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని ఆయన రైతులను కోరారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గడ్డి లేకుండా చూసుకోవాలని, తూర్పారబట్టిన ధాన్యాన్ని కల్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజాదేవి, వ్యవసాయ శాఖ అధికారిని రూప, ఐకెపి ఎపిఎం అశోకరాణి తోపాటు ఐకెపి వివో ఏలు, బుక్ కీపర్లు,సీఈఓ లు, డి సి ఎం ఎస్ ,మెప్మా రిసోర్స్, లు వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరుడిని ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్

కల్లూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



కల్లూరు మండలం, చెన్నూరు గ్రామంలో మంగళవారం జరిగిన తమ్మిశెట్టి రంగయ్య, రమణ దంపతుల కుమారుడు వరుడు చి.మహేష్ వివాహ వేడుక కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే చెన్నూరు గ్రామం లో డాక్టర్ మట్టా దయానంద్ కాకర్ల రామకృష్ణ నివాసం లో కాంగ్రెస్ నాయకులని కలుసుకొని, స్థానిక సంస్థ ల ఎన్నికల్లో చెన్నూరు ఎంపీటీసీ, సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలవాలి అని, ఎటువంటి విభేదాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, కల్లూరు మండల, పట్టణ, చెన్నూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# టన్ను చెరుకు మద్దతు ధర ధర రూ.3578లు

**రైతులకు టన్నుకు రూ.500లు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాం**

**రైతులకు ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు**

**మధుకాన్ షుగర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య వెల్లడి**

*నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

202526 సంవత్సరం చెరుకు క్రషింగ్ సీజన్ గాను మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు రైతులకు అన్ని సబ్సీడీలతో కలిపి చెరకు టన్ను మద్దతు ధర రూ.3578.35 లను ఇవ్వనున్నట్లు ఆ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య వెల్లడించారు. మంగళవారం రాజేశ్వరపురం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలోని తన చాంబర్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నామ



కృష్ణయ్య మాట్లాడుతూ ఈ ఏడాది క్రషింగ్ సీజన్ లో రైతులకు మద్దతు ధరను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫ్యాక్టరీ నష్టాలలలో ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం యాజమాన్యం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.210లు అదనంగా ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. చెరుకు రైతులకు చెరుకు నాటే వారికి 3 టన్నుల విత్తనం, పిలకతోటలో ఖాళీలు పూరించటానికి 500 చెరకు ముక్కలు ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. అధిక దిగుబడి సాధించిన రైతులకు ప్రథమ బహుమతిగారూ.1 లక్ష, రెండవ బహుమతిగా రూ.50 వేలు, మూడవ బహుమతిగా రూ.25 వేల నగదు ను అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విధంగా అత్యధికంగా చెరుకు సరఫరా చేసిన, అధునిక పద్ధతిలో చెరుకు సాగు చేసిన రైతులకు, ఎక్కువ చెరుకు ను సరఫరా చేసిన రైతులకు యాంత్రీకరణ పద్ధతి, ప్రదర్శనా క్షేత్రంలో సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతులకు ప్రోత్సాహాలను పైన చెప్పిన రీతిలోనే బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం ఇతర రాష్ట్రాల మాదిరిగా టన్ను కు రూ.500లు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వంను చెరుకు పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో కోరినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఆయా మంత్రులను సమాఖ్య కలవనున్నట్లు ఆయన చెప్పారు. ఫ్యాక్టరీలో 85 వేల మెట్రిక్ టన్నుల చెరకును గానుగ ఆడించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. డిసెంబర్ మొదటి వారంలో క్రషింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు నూతన పద్ధతలు పాటించి దిగుబడి సాధించాలని కోరారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మధుకాన్ షుగర్స్ ఏ.వి. పి కోటయ్య,సిఆర్. జి ఎం. వెంకటేశ్వర్లు,కేన్ డీజీఎం అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# ఆధార్ కేంద్రాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడి**

*నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రం లను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు వెల్లడించారు. మంగళవారం చెన్నారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ కేంద్రంను ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు ఆధార్ కేంద్రం ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి. చలపతిరావు మాట్లాడుతూ ఆధార్ కార్డు లేని విద్యార్థులు కొత్త కార్డు కోసం నమోదు చేయించుకోవాలని ఆయన చెప్పారు. అదే విధంగా ఆధార్ కార్డులో తప్పులు, సవరణ లు చేసుకునే వీలు ఉందని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థుల సౌలభ్యం కోసం ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థులు ఆధార్ కార్డును చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఆధార్ కేంద్రాల పై విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ మాజీ సర్పంచ్ మస్తాన్ పాల్గొన్నారు.



# ఉపాధి గ్రామసభలపై నీలినీడలు..!!

**గ్రామ ప్రజలే లేకుండా నిర్వహణ..**

**తప్పుల తడకలుగా మస్టర్లు...!**

**పని జరిగిన దినాలకంటే హాజరైన రోజులే ఎక్కువగా నమోదు..**

**ఇష్టారాజ్యంగా మస్టర్లలో లెక్కలు..**

**ప్రతితప్పిదాన్ని కప్పిపుచ్చుతున్న ఏపీవోఏపీవో స్థాయిలో ఏం మాట్లాడుతున్నారంటూ..తనిఖీ సిబ్బంది ఆగ్రహం..**

**నరసింహులగూడెం గ్రామసభలో బయటపడ్డ బాగోతం..!!**

*కూసుమంచి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త) :*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భారత ప్రభుత్వం 2005లో ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఇది దేశంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ప్రభుత్వపథకం. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని నైపుణ్యతతో సంబంధంలేకుండా గ్రామీణ కుటుంబాలలోని వయోజనులకు నిర్దేశించిన ఆర్థికసంవత్సరంలో కనీసం 100రోజులు వేతనంతో కూడిన పని చట్టబద్ధంగా కల్పించాలి. అలా కల్పించిన పనికి తగిన వేతనం ప్రభుత్వం అందజేస్తుంది. ఈ పనుల నిర్వహణకు సంబంధించి గ్రామీణ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, మండలస్థాయిలో ఏపీవో ఉండగా ఎంపీడీవో పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. కిందిస్థాయి సిబ్బంది ఏదైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే అలాంటి వ్యవహారం ఏపీవో సరైన క్రమశిక్షణతో తప్పులు దొర్లకుండా పారదర్శకంగా పథకం అమలయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ఏపీవోపై ఉంది. కూసుమంచి మండలంలో ఇష్టా రాజ్యం..అంతటి అత్యున్నతమైన లక్ష్యంతో ప్రవేశపెట్టబడిన ప్రభుత్వ పథకం కూసుమంచి మండలంలో ఏపీవో నిరక్ష్యవైఖరితో అభాసు పాలవుతుందనడానికి నిలువెత్తు నిదర్శనంగా మండలంలో జరుగుతున్న సోషల్ ఆడిట్ లో వెలుగుచూస్తున్న నిజాలు చక్కని తార్కాణం. పలు పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించే తీరు చూస్తే ఎందుకు ఇంత గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారనే అనుమానాలు కలగకమానం లేదు. గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించాలంటే గ్రామస్తు లందరికీ ముందుగా తెలియజేసే విధంగా టమకా వేయించడం, మైకు ద్వారా తెలియజేయడం పలు విధాలుగా తెలియజేయాల్సిన సిబ్బంది తెలియ జేయకుండా నిర్వహించడం ఏంటని మండలప్రజలు ప్రశ్నిస్తున్నారు. నరసింహులగూడెంలో అన్ని అవకతవకలే..మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో మేట్, ఏపీవో, టీఏ, పంచాయతీ కార్యదర్శి, తనిఖీ సిబ్బంది ఇద్దరు గ్రామస్తులు తప్ప ఎవరూలేకుండానే గ్రామసభ నిర్వహించడం ప్రశ్నార్థకంగా మారింది. ఇదే విషయంపై ఏపీవోను గ్రామస్తులేరి అని ప్రశ్నించగా...ఉదయం వచ్చారు..ఇంతసేపు ఉంటారా..? అని సమాధానం చెప్పడం కొసమెరుపు. తప్పుల తడకలుగా మస్టర్ల నిర్వహణ..గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తనిఖీ సిబ్బంది అనేక రకాల అక్రమాలను వెలుగులోకి తీసుకుని రాగా సాక్షాత్తు ఏపీవో అప్పారావు సిబ్బందిని కాపాడేందుకు విశ్వప్రయత్నం చేయడం వెనుక ఆంతర్యంఏమిటో అంతుచిక్కని ప్రశ్న. ఓ మస్టర్ కు సంబంధించి ఏడు రోజులు తేడా వస్తుందని, అలా ఎందుకు జరిగిందని సిబ్బంది అడగగా..ఏపీవో కలుగజేసుకుని మస్టర్ లో పేర్లు ఉన్నాయి కానీ పేమెంట్ అంత చేయలేదు కదా..అంటూ బుకాయింపు సమాధానం చెప్పడంతో ఎస్ఆర్పీ కలుగజేసుకుని మీరు ఏపీవో స్థాయి అధికారై ఉండి వెనుకేసుకుని రావడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తావనకు రాని కొలతలు, నర్సరీ నిర్వహణ..గ్రామసభలో చేసిన పనులకు సంబంధించిన కొలతలు, లెక్కలు ప్రస్తావనకు రాకపోవడం ఏంటనే ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి. నర్సరీ నిర్వహణకు సంబంధించి కూడా నోరు మెదపకపోవడం చర్చనీయాంశం అయింది. గ్రామసభ జరుగుతుందనే సమాచారంతో మీడియా ప్రతినిధులు పంచాయతీకి చేరుకోగానే గ్రామసభే ముగించడం మిలియన్ డాలర్లప్రశ్నగా మిగిలిపోయింది. జిల్లా అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలి..కూసుమంచి మండలంలో ఉపాధి హామీ పథకం అమలుతీరుపై జిల్లా అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, అవకతవకలకు పాల్పడిన సిబ్బంది ఎంతటి వారైనా అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, సొమ్ము రికవరీ చేయించి, పథకం అమలు సక్రమంగా జరిగే విధంగా చూడాలని మండలప్రజలు ముక్తకంఠంతో కోరతున్నారు.






# విద్యాశాఖ అధికారుల నిరక్ష్యంతో నీరుగారుతోన్న ప్రభుత్వం లక్ష్యం.!..

**ఇష్టానుసారంగా విద్యార్థుల యూనిఫాం తయారీ..**

**స్వయం కొలతలు తీసుకోకుండానే యూనిఫాం అందిస్తున్న స్వయం సహాయక బృందాల....**

**ప్రభుత్వ యూనిఫాం చూసి చీదరించుకుంటున్న విద్యార్థులు,తల్లి తండ్రులు...**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 14(ప్రభాత వార్త)*

ప్రైవేట్ పాఠశాలల్లో చేరేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించే ధోరణిని తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపేలా చేయలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో చదివేవిద్యార్థులకు యూనిఫాం అందజేస్తుంది. అయితే స్థానిక స్వయం సహాయక సంఘాల చేత ఈయూనిఫాంను కుట్టించి విద్యార్థులకు అందిస్తుంది. ఇందుకుగాను వారికి కుట్టుకూలి కింద ఒక్క జతకి రూ.75 చెప్పిన అందిస్తుంది.అయితే గతంలో యూనిఫాంకు కొలతలు తీసుకొనే పద్ధతి వేరుగా ఉండేది. విద్యార్థులందరినీ గ్రూపులుగా విభజించే వారు. ఎత్తు, లావు ఆధారంగా 10 మందిలో ఒకరి కొలత తీసుకొని మిగతా వారికి కూడా అదే కొలతలతో కుట్టేవాళ్లు. దీనివల్ల కొందరికి పొట్టిగా, మరికొందరికి వదులుగా యూనిఫాం ఉంటోంది. దీంతో కొంత మంది విద్యార్థులు టైలర్ల దగ్గ వెళ్లి అవసరమైన సైజ్ మేరకు యూనిఫాంలో మార్పులు చేయించుకుంటున్నారు. నిరుపేద పిల్లలు మాత్రం ఇచ్చిందే వేసుకుంటున్నారు.గతం మాదిరి కాదు అని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన అదే మాదిరి.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోచదివే విద్యార్థుల యూనిఫాం తయారీలో ప్రభుత్వం ఈసారి మార్పులు తీసుకొచ్చింది. సగటు కొలతలకు బదులు కచ్చితమైన కొలతలతోనే యూనిఫాం అందించాలని నిర్ణయించింది. ప్రతి విద్యార్థి కొలతలనూ టైలర్లు వ్యక్తిగతంగా తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పాఠశాల విద్య డైరెక్టరేట్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లోని విద్యాశాఖ అధికారులంతా దీన్ని విధిగా పాటించాలని ఆదేశించింది.కానీ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో స్థానిక స్వయం సహాయక సంఘాల నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా విద్యార్థుల వద్దకు వెళ్ళి ప్రతి విద్యార్థి కొలతలు సేకరించాల్సిందే అని, ఒకవేళ కుట్టిన యూనిఫాం సైజ్ చాలకపోతే సరిచేయాలని,విద్యార్థులు సంతృప్తి చెందితేనే స్వయం సహాయక బృందాలకు బిల్లులు చెల్లిస్తామని డీఈవోలకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మండల విద్యా శాఖ అధికారి మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో, స్వయం సహాయక సంఘాలు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ఇష్టాను రీతులో యూనిఫామ్ లు కుడుతున్నారు. అవి ఏ ఒక్క విద్యార్థికి కూడా సైజులు సరిపోవటం లేదని తెలుపుతున్నారు. కొందరికి పొట్టిగా ఉంటే, మరికొందరికి పొడవుగా, మరికొందరి విద్యార్థులకు లూజుగా కుడుతున్నారని, అంతేకాకుండా ఒడుదుడుకు కొలతలతో, కేవలం ఒక కుట్టు కుట్టి చేతులు దులుపుకోవడంతో, నెలరోజుల వ్యవధిలోనే గుండీలు ఉడుతూ కుట్లు పేగులుతున్నయని విద్యార్థులు తెలుపుతున్నారు. అంతే కాకుండా!!ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు నిక్కర్ బదులు ఫ్యాంట్లు ఇస్తున్నట్లు కూడా ప్రభుత్వం వెల్లడించింది. కానీ 6,7 చదివే కొందరి విద్యార్థులకు చొక్కా ఇచ్చి ఫ్యాంట్లు బదులుగా నిక్కర్లు ఇస్తున్నారని తెలుపుతున్నారు. పాఠశా పునఃప్రారంభం రోజే యూనిఫాంను విద్యార్థులకు అందించాల్సి ఉండగా ఇప్పటికీ కొన్ని పాఠశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో యూనిఫాంను అందజేయలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సందందిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పందించి విద్యార్థుల వద్దకు వెళ్ళి నేరుగా కొలతలు సేకరించి వారికి నాణ్యమైన యూనిఫాంను అందించేలా చర్యలు తీసుకోవాలని, మరియు పాఠశాలలపై పర్యవేక్షణలో లేకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యావంతులు,విశ్రాంతి ఉద్యోగులు,ఉపాధ్యులు కోరుకుంటున్నారు.



# ఉద్యమానికి బిగ్ షాక్



## మల్లోజుల "లొంగుబాటు

## "60 మందితో గడ్చిరోలి పోలీసుల ఎదుట..

## అధికారికంగా ధృవీకరించని పోలీసులు

## నేడో రేపో మహరాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించే అవకాశం

## విభేదాలతోనే లొంగుబాటు..

## సమస్యల వలయంలో మావోయిస్టు ఉద్యమం..

చర్ల,అక్టోబర్ 14, (ప్రభాతవార్త)

తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాదిస్తామని పోరు( అటవి)బాట పట్టిన అన్నల ఉద్యమానికి చీకటి గడియలు అలుముకున్నాయా..? అంటే అవుననే సమాధానం వస్తుంది తాజా పరిస్థితులను బట్టి చూస్తే సుమారు ఐదు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్బంధాలను ఎదుర్కొంటుంది.ప్రస్తుతం సమయంలో ఉద్యమాన్ని ముందుకు నడిపించలేక పురిటినొప్పులు పడుతుంది.ఏ లక్ష్యంతోని అయితే ఉద్యమాని చేపట్టిన మావోయిస్టు పార్టీ అనుకున్న లక్ష్యం నెరవేర కుండానే ముగింపు పలకనుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి..

చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో సుమారు మూడు దశాబ్దాలుగా అక్కడి ప్రభుత్వంతో కలిసి సమాంతర పాలన సాగించిన మావోయిస్టులు నేడు అదే ప్రాంతంలో గడ్డు పరిస్థితులను చవిచూస్తున్నారు.చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల ఉనికిలేకుండా చేస్తామని 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత మావోయిస్టు రహిత భారత్ ను చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటకను అణుగుణంగా తాజా సంఘటనలు జరుగుతున్నాయి.ఇదే ఒరవడి కొనసాగితే గడువు కల్లా మావోల ఉనికి లేకుండా పోతుందా అన్న అలోచన ఉద్యమ కారుల్లో మేధావి వర్గాల్లో సానుభూతి పరులలో మొదలైన అలోచన..గత నారాయణపూర్ దండకారణ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతి పార్టీలో మొదలైన అంతర్గత విభేదాలు నేడు తారాస్థాయికి చేరుకున్నట్లు తెలుస్తుంది. మావోయిస్టు కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుల్లో వచ్చిన విభేదాలతో సతమతం అవుతున్న తరుణంలో మావోయిస్టు కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాలరావు లొంగుబాటుకు బాటలు వేసినట్లు అయ్యింది.ఆపరేషన్ కగార్ లో వలన ఉద్యమాన్ని ముందుకు నడిపించడం ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో సాధ్యం కాదని వేణుగోపాల్ ( అభయ్ ) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి పేరిట లేఖ విడుదల చేసారు.కేశవరావు మృతిచెందక ముందు ఆయుధాలు వీడి ప్రజా జీవనం వైపు మొగ్గ చూపారని ఉద్యమ ప్రస్థానంలో అనేక లోపాలు జరిగాయని ఆయుధాలు వీడి లొంగిపోవడమే మేలు అని లేదంటే ప్రాణాలు పోగొట్టు కోవడం తప్ప ఏమి ఉండదని లొంగిపోవడానికి సిద్ధం అని లేఖలోని ముఖ్య సారాంశం..అభయ్ ప్రకటనకు అణుగుణంగా జగన్ మరో లేఖ విడుదల చేసారు.అభయ్ పేరిట విడుదలైన లేఖ ఆయన వ్యక్తిగత నిర్ణయం అని పార్టీకి సంభందం లేదని ఆయన ఎప్పటి నుండో లొంగిపోవాలని చూస్తున్నాడని కావాలంటే పార్టీకి ఆయుధాలు అప్పగించి లొంగిపోవాలని పేర్కొన్నారు.ఇరువురి ప్రకటన నేపద్యంలో పార్టీలో రెండు చీలికలు వచ్చినట్లు అయ్యింది.ఈ క్రమంలో వేణుగోపాల్ లొంగిపోతారని గత నెలరోజులుగా వినిపిస్తున్న మాట..

### గడ్చిరోలి పోలీసుల ఎదుట మల్లోజుల లొంగుబాటు

మావోయిస్టు కేంద్ర కమిటీ ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ ( అభయ్ ) సోను భూపతితోపాటు మరో 60 మంది సభ్యులు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా పోలీసుల ఎదుట సోమవారం లొంగిపోయినట్లు తెలిసింది.మల్లోజుల లొంగుబాటుపై గడ్చిరోలి పోలీసులు కాని మహరాష్ట్ర ప్రభుత్వం కానీ ఎటువంటి ప్రకటన చేయకున్నా లొంగుబాటుపై ఓ స్పష్టత వచ్చింది.నేడో రేపో మహరాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో గడ్చిరోలిలో కాని రాజదాని ముంభైలో భారీ సభ ఏర్పాటు చేసి లొంగుబాటుపై ప్రకటించే అవకాశం ఉంది.లొంగిపోయిన వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు నార్త్ సబ్ జోనల్ బ్యూరో సభ్యుడు ఆశన్న !! తక్కెళ్లపల్లి వాసుదేవరావుతోపాటు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు మాఢ్ డివిజన్ సభ్యులు మరికొంత మంది వివిధ కేడర్లకు చెందిన మావోయిస్టులు ఉండే అవకాశం ఉంది.అయితే వీరందరూ ఆయుధాలతో లొంగిపోతున్నారా..ఆయుధాలు వీడి లొంగిపోతార అనేది తెలియాల్సి ఉంది..

### నేటితో ఉద్యమానికి వీడ్కోలు

మావోయిస్టు ఉద్యమ ప్రస్థానంలో నాలుగు దశాబ్దాల పాటు అనేక పదవులు పొందిన నంబాల వేణుగోపాల్ ( అభయ్ ) ఉద్యమ ప్రస్థానానికి నేటితో తెరపడనుంది. కరీంనగర్ జిల్లా పెద్దపల్లి కి చెందిన కేశవరావు బీకాం చదివారు.చదువు కుంటున్న సమయంలోనే అన్న మల్లోజుల కోటేశ్వరావు ( కిషన్ )తో పాటు అడవి బాట పట్టినట్లు తెలుస్తుంది.కిషన్ జీ 2011 లో పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందగా కిషన్ జీ భార్య సుజాత ( కేంద్ర కమిటీ సభ్యురాలు) డిజిపి ఎదుట లొంగొపోయారు.వేణుగోపాల్ రావు భార్య తార మహారాష్ట్ర పోలీసుల ఎదుట గతంలోనే లొంగిపోయారు.వేణుగోపాల్ లొంగుబాటుపై ఆయన అన్న కొడుకు సునీల్ శర్మ మీడియాతో మాట్లాడారు.మీము పట్టక ముందు ఉద్యమ బాట పట్టిన మా చిన్నాన్న నాలుగు దశాబ్దాల తర్వాత బాహ్య ప్రపంచంలోకి వస్తున్నారని మీడియా ద్వారా తెలిసిందని ఆయన రాక మాకు ఎంతగానో సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు అందరూ ఆయన కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు.నేటితో మల్లోజుల ఉద్యమాన్ని వీటినట్లు స్పష్టం అవుతుంది.

# కర్రెగుట్టల్లో మావోయిస్టుల డంప్ లభ్యం

## స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు

## భారీ కుట్ర భగ్నం

చర్ల, అక్టోబర్ 14,(ప్రభాతవార్త)

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బిజాపూర్ తెలంగాణా రాష్ట్రాలను అనుకొని ఉన్న ప్రాంతం కర్రిగుట్టలు ఈ ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోట లాంటిది.అటువంటి ప్రాంతంలో గత వేసవికాలం సుమారు మూడు నెలలపాటు వేలాది మంది భద్రతా బలగాలు మావోయిస్టులే లక్ష్యంగా చేసుకొని విశృత కూబింగ్ చేపట్టాయి.ఈ క్రమంలో ఎన్ కౌంటర్లు జరిగాయి.భారీగా మావోయిస్టుల డంప్ ను స్వాధీనం చేసుకొని భారీ విజయాన్ని సాధించాయి.వర్షకాలం సీజన్ లోను కూబింగ్ ను ముమ్మరం చేసిన భద్రతా బలగాలు.తాజా గా కర్రిగుట్టల్లో మావోలు దాచిపెట్టిన భారీ డంప్ ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.తడ్పల బేస్ క్యాంపు నుండి కోబ్రా 206,229,153, 196 సిఆర్పీఎఫ్ బలగాలు మావోయిస్టులే లక్ష్యంగా చేసుకొని కర్రిగుట్టల ప్రాంతంలో విశృత సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో మావోల డంప్ ను కనుగొని స్వాధీనం చేసుకున్నారు.భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్న వాటిలో 51 లైవ్ బిజిల్ రాకెట్ లాంఛర్లు వంద అల్యూమినియర్ వైర్ బండిల్స్ పైపులు ఇనుప సీట్లు ఇనుప రాట్లు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

# విశ్వవిద్యాలయ అభివృద్ధి అందరి బాధ్యత

## కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే ప్రతాపరెడ్డి

ఖమ్మం, విద్యా విభాగం అక్టోబర్ 14,(ప్రభాతవార్త



విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పుడే అగ్రగామిగా నిలుస్తామని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకుల పతి ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో కలియతిరిగి కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, తరగతి గదులు విద్యా ర్థుల బోధన తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అధ్యాపకులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే వారు భవిష్యత్తులో సమాజంలో రాణించి గుర్తింపు సాధిస్తారని ఫలితంగా విశ్వవిద్యాలయానికి మరింత గుర్తింపు తో పాటు అగ్రగామిగా నిలుస్తామని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సమస్యలతో పాటు సిబ్బంది, విద్యార్థుల వివ రాలను ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని హంగులతో కూడిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ తో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, పర్సనల్ అసిస్టెంట్ రవి, లైబ్రేరియన్ కె వెంకట నరసయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

## పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



2024-25 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు నూతన సంవత్స రం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవల కు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు,తో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. మహోన్నత సేవ పతకం (01) ఉత్తమ సేవ పతకం (05) సేవ పతకం (64) ఉత్కృష్ట పతకాలు (12) సాధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 82 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి రూ.10.62కోట్ల ఈజీఎస్ నిధులు

## కూనంనేని కృషితో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు

## త్వరలో పనులు ప్రారంభించి రహదారుల సమస్యను పరిష్కరిస్తాం

## ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

వివిధపాతకాల్లో మంజూరైన నిధులతో నిర్మించిన గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరికొన్ని రహదారులు నిర్మాణ దశల్లో వున్నాయి. ఇటీవల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో నియోజకవర్గానికి మరో రూ.10.62కోట్లు మంజూ రయ్యాయి. నియోజ కవర్గంలోని పాల్వంచ, లక్ష్మీ దేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ రాధారుల నిర్మాణంపై ప్రేత్యేక ద్రుష్టి సారించడం జరిగిందని, అంతర్గత



రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి వసతి వంటి సమస్యలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి దశలవారీగా పరిష్కరిస్తు న్నామన్నారు. గడిచిన ఇరవై నెల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యనభైశాతంమేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, తాజాగా విడుదలైన రూ.10.62కోట్లతో మిగిలిన పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేష్టమన్నారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కూనంనేని తెలిపారు.

## బంగారం వ్యాపారులకు అవగాహన సదస్సు

*గోదావరిఖని, ప్రభాతవార్త:*



బంగారం వ్యాపారులు, స్వర్ణకారులు, బెంగాలి వర్కర్లకు గోదావరిఖని అశోక్ నగర్‌లోని ఎంఆర్‌కే బాంకెట్ హాల్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ బంగారం వ్యాపారులకు, స్వర్ణకారులకు జాగ్రత్తలపై సలహాలు, సూచనలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వృత్తి కొనసాగిస్తున్న వారి, వారి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బులియన్ అధ్యక్షులు గుగ్గిళ్ళ రవీంద్ర చారి, కోశాధికారి రాజన్న, జిల్లా కోశాధికారి మామిడిపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు సునీల్ యాదవ్, రాకేష్, విలాస్ జాదవ్, హనుమాన్ జాదవ్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్, కోశాధికారి శ్రీధరాచారి, విజయగిరి సదానందం, గాలిపల్లి రమేష్, ఉపేంద్రచారి, తిప్పర్తి శివ తదితరులున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి 3 రోజుల జైలు శిక్ష




*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:*

రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 25 మంది పట్టుబడ్డారు. వీరిని మంగళవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. ఇందులో 24 మందికి మొత్తం రూ.48వేల జరిమానా విధించారని, ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తి రెండవ సారి పట్టుబడగా అతనికి 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

## నూతన డిజిపిని కలిసిన కోలేటి



*గోదావరిఖని, ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతన డిజిపి శివధర్ రెడ్డిని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా డిజిపి నియమితులైన శివధర్ రెడ్డికి కోలేటి దామోదర్ శాలువా కప్పి, మొక్క అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

*సుల్తానాబాద్, ప్రభాతవార్త*

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని పూసాల అరెపల్లె కు చెందిన బావు కొమురయ్య(75) అనే వృద్ధుడు ఎస్ బి ఐ బ్యాంకు లో డబ్బులు తీసుకొని పూసాల లోని ఇంటికి బయలుదేరుతున్న క్రమంలో రాజీవ్ రహదారి దాటుతుండగా కరీంనగర్ నుండి మంచిర్యాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొని కొమురయ్య మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన రజక సంఘం

*మంథని ప్రభాతవార్త:*

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంథని రజక సేవా సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మంథని రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 20 లక్షలను మంత్రి శ్రీధర్ బాబు

## ఎస్ ఐ సంధ్య ఆధ్వర్యంలో శ్రమదానం



*ఏన్కూరు,అక్టోబర్ 14, ప్రభాత వార్త*

:ఏన్కూరు ఎస్ ఐ సంధ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏన్కూరులోని ప్రధాన జాతీయ రహదారిపై పడిన గుంతలను పోలీసు సిబ్బంది శ్రమదానం కార్యక్రమం చే పట్టీ గుంతలను పూడ్చారు.ఏన్కూరు నాగార్జున సాగర్ కెనాల్ వంతెన రహదారి పై పడ్డ గుంతలను..భగవాన్ నాయక్ తండా.. హిమాంనగర్ గ్రామాల మధ్య ఏర్పడిన గుంతల పూడ్చివేతకు స్థానిక పోలీసులు శ్రీకారం చుట్టడంతో రోడ్లపై వాహనాల్లో ప్ర యాణం చేస్తున్నా ప్రయాణికులు పోలీసులు చేస్తున్న శ్రమదానం చూసి హర్షం వ్య క్తం చేశారు.తమ విధులు నిర్వహించడమే కాకుండా పోలీసులు ఇలాంటి సామా జి క సేవాకార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు..ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ఉన్న గుంతలను పూడ్చివేయడంతో ప్రయాణ వాహనదారులకు సులభతరమైంది.ఎస్ఐ సంధ్య చేపట్టిన ఈ యొక్క సామాజిక సే వా కార్యక్రమానికి మండలంలోని ప్రజలను మంచి స్పందన వచ్చింది.ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి,రాజేందర్,శంకర్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు



*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీని మంగళ వారం లెక్కించారు.పరిశీలకులు ఈ.వెంక టేశ్వర్లు పర్యవేక్షణలో కార్యనిర్వహణాధి కారి నల్లమోతు శేషయ్య సమక్షంలో హుం డీని లెక్కించారు.హుండీ ద్వారా ఆదాయ ము 33రోజులకు గాను రూ.27,874 రావ డం జరిగింది అన్నారు.అదేవిధంగా భక్తులు అమ్మవారి కి సమర్పించిన చీర లకు బహిరంగ వేలంపాట నిర్వహించగా జాస్తిపల్లి గ్రామానికి చెందిన కొరివి వెంక టేశ్వర్లు రూ.13000 కు పొందినట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో పూజారి బాచి మంచి పుల్లయ్య శర్మ,జూనియర్ అసిస్టెం ట్ వరప్రసాద్,సిబ్బంది,భక్తులు తోటకూ రి సత్యమయ్య, మల్లెంపాటి శ్రీనివాసరా వు,కొరివి మోహనరావు,కొరివి వెంకటేశ్వ ర్లు,ఎం.పుల్లయ ,కొత్తగట్టు.శ్రీకాంత్, సజ్జ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ చెల్లించాలి

*ముత్తారం, ప్రభాతవార్త:*

సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ చెల్లించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముత్తారం అన్నదాతలకు ఈ ఖరీఫ్ సీజన్‌లో సన్న వడ్లకు బోనస్ డబ్బులు ప్రభుత్వం ఇస్తుందా.. లేదా.. ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండిరచిన సన్న రకం వరి ధాన్యానికి మద్దతుతోపాటు క్వింటాల్‌కు బోనస్ 500 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నట్టేట ముంచారని అన్నారు. మండలంలో సగం మంది రైతులకు బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదని, ఈసారైనా రైతులకు చెల్లిస్తారా.. లేదా.. అని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. సన్న రకానికి మద్దతు ధరతోపాటు బోనస్ డబ్బులు వస్తాయనే ఆశతో కష్ట నష్టాలకు తట్టుకొని 90 శాతం రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని పండిస్తున్నారని, ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే సమయం పడుతుండడంతో ప్రభుత్వం నుంచి అన్నదాతలకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో రైతులు ఈసారి సన్న రకానికి బోనస్ డబ్బులు ఇస్తారా.. ఇవ్వరని సందిగ్ధం నెలకొందని వారు ఆరోపించారు. సన్న రకం ధాన్యాన్ని పండిరచిన వారికి మద్దతు ధరతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం గతంలో బోనస్ డబ్బులు రానివారికి, ఈ ఖరీఫ్ సీజన్లో సన్న రకం పండిరచే వారికి బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కాచారం వద్ద రోడ్డు ప్రమాదంలో బేగంపేట వాసి మృతి



*. యాదగిరిగుట్ట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ శివారులోని పౌల్ట్రీ ఫామ వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నీల నర్సిములు (40) అక్కడికక్కడే మృతి చెందాడు. యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజపేట నుండి ఆలేరు వైపు (టి ఎస్ 30జి 9895), ఆలేరు నుండి రాజపేట రోడ్డు వైపు వెళ్తున్న బైకు ( ఎ. పి. 29 యూ 6641) లు ఎదురు ఎదురుగా గుద్దుకున్నాయి. బైకుపై ఉన్నవారు రోడ్డుపై పడిపోగా, అదే సమయంలో అతివేగంగా వెనుక నుంచి వచ్చిన అశోక్ లేలాండ్ వాహనము నెంబర్ ఏపీ 36టి బి 3369 బైక్ మీద నుండి వెళ్లడంతో, టీస్ 30 జి 9805 బైక్ పై ప్రయాణిస్తున్న బేగంపేట గ్రామానికి చెందిన నీల నరసింహులు అక్కడికక్కడే మరణించినాడు, ఈ బైక్ పై వెళ్తున్న సడల నరసింహులు కి కుడికాలు విరిగింది, ఇంకో బైక్ పై వెళ్తున్న వ్యక్తులకు కూడా రక్త గాయాలు అయ్యాయి. ఈ విషయంలో మృతుడు భార్య నేల సిద్ధమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## అనుమతులు తీసుకోవాలి

*నడిగూడెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

:దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయానికి అధికారుల నుండి అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. అధికారులు అనుమతి ఇచ్చిన ప్రదేశాల్లోనే బాణాసంచా విక్రయాలు చేయాలన్నారు. అనుమతి లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాణాసంచా తయారీదారులు, సరఫరా చేసేవారు, విక్రయదారులపై గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు.

## రఘునాథపురం వాసులకు ఆర్టీసీ సదుపాయం కల్పించాలి

*యాదగిరిగుట్ట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :*



గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ యాదగిరిగుట్ట డీఎం కు రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ ప్రజలు మంగళవారం వినతి పత్రం అందజేశారు. గ్రామ0లో సుమారు 6వేల జనాభ కల్గిన పెద్ద గ్రామమని, చేనేత కుటీర పరిశ్రమ క్రింద పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ ఉందని, యాదగిరిగుట్టకు వెళ్ళడానికి, ఆలేరుకు పోవడానికి సరైన బస్సుల సౌకర్యం లేదన్నారు. యాదగిరిగుట్ట డిపో నుండి జనగాం ఒక షటల్ బస్సును ఏర్పాటు చేస్తే గ్రామముతో పాటు సైదాపురం, మసాయిపేట, గౌరయపల్లి, రఘునాథపురం,కంటం గూడెం,ధర్మరెడ్డి గూడెం, కచారం గ్రామల వారికి సౌకర్యం ఉంటుందన్నారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట నుండి చేర్యాలకు రెండు బస్సులు కొనసాగుతుండగా ఒక బస్సును రఘునాథపురం నుండి కొనసాగించాలని కోరారు. యాదగిరిగుట్ట నుండే సిద్దిపేట బస్సు ప్రస్తుతం కాచారం నుండి వెళ్తుండగా రఘునాథపురం నుండి నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజమాజీ సర్పంచ్ గడిపెల్లి శ్రవణ్ కుమార్, ఆడేపు సత్యానారాయణ, గంగ శ్రీనివాస్, బింగి పాండు, బిజ్జల ఈశ్వర్, వడ్లకొండ మధు, కటకం గణేష్ లున్నారు...